TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబంధిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 162 ఆదివారం, మే 17, 2026 , పేజీలు - 08 వెల : 4/-

## తెలంగాణలో జూన్ 25 నుంచి

# ఎస్ఐఆర్ ప్రారంభం

- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే
- జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల
- జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల




**హైదరాబాద్, మే 16:** దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్వో(బూ)లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్లైన్ 1950తో పాటు సదుపాయం కల్పించినట్లు చెప్పారు.ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 – 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు.2002లో రాష్ట్రంలో చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా ూ×=పై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

## రాహుల్ గాంధీని కలిశా..


# మంత్రి పదవి కోరా



**ఢిల్లీ:** లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని.. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తోందని.. బూత్ స్థాయి నుంచి తాను పని చేసినట్లు గుర్తు చేశారు. నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని.. పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు మంత్రి పదవి కోసం రాహుల్ గాంధీకి వినతి సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చేలా రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.


## ప్రజాస్వామ్యానికి మనది

# మాతృదేశం



**న్యూ ఢిల్లీ :** నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులతో నిర్వహించిన సమావేశంలో భారత పురోగతి, ప్రపంచ సవాళ్లు, భారత్– నెదర్లాండ్స్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా అక్కడి భారతీయుల కృషి, ప్రతిభ గురించి ఎంతో ప్రశంసిస్తారని చెప్పారు. నెదర్లాండ్స్ ఆర్థిక వ్యవస్థకు భారతీయులు అందిస్తున్న సేవలపై ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడన్నారు.ది హేగ్ నగరం భారత్– నెదర్లాండ్స్ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని అక్కడ స్థిరపడిన భారతీయ కుటుంబాల కథలు కేవలం వలసల కథలు కాదని, అవి అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని అన్నారు. తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదని కొనియాడారు. డచ్ భాషను స్వీకరించినా తమ మూల భాషలను, సంప్రదాయాలను ప్రవాస భారతీయులు వదల్లేదని అభినందించారు.

# పిల్లలు భారం కాదు.. వాళ్లే మన సంపద



**శ్రీకాకుళం, మే 16:** సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. నరసన్నపేట నియోజకవర్గంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు దేశంలో, రాష్ట్రంలో జనాభా పెరుగుదలను అరికట్టడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పనిచేస్తే.. ఇప్పుడు కాలం మారిందన్నారు. రాష్ట్రంలో మారుతున్న జనాభా గమనాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సమాజంలో ఓ కొత్త చర్చకు దారితీశాయి. పిల్లలు భారం కాదని, వాళ్లే మన అసలైన సంపదంటూ ఆయన సరికొత్త నినాదాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'ఒకప్పుడు వనరుల కొరత, ఆర్థిక ఇబ్బందుల కారణంగా 'ఒకరు లేదా ఇద్దరు ముద్దు' అనే విధానాన్ని సమాజంలోకి తీసుకెళ్లాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో జననాల రేటు ప్రమాదకర స్థాయికి పడిపోతోంది. యువత సంఖ్య తగ్గి, వృద్ధుల శాతం పెరిగితే భవిష్యత్తులో శ్రామిక శక్తి కొరత ఏర్పడుతుంది. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. జపాన్, చైనా సహా కొన్ని ఐరోపా దేశాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న జనాభా క్షీణత సంక్షోభం ఏపీకి రావొద్దు. జనాభా సమతుల్యతను కాపాడేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. ఇందులో భాగంగా మూడో బిడ్డ పుట్టిన వెంటనే ఆ కుటుంబానికి రూ.30,000, నాలుగో బిడ్డ పుట్టిన వెంటనే రూ.40,000 తక్షణ ఆర్థిక సహాయం అందిస్తాం. పిల్లలు భారం కాదు, వాళ్లే మన అసలైన సంపద' అని అన్నారు.'తల్లికి వందనం' మరింత పెంచుతాం..గత ఐదేళ్ల అరాచక పాలనకు స్వస్తి పలికి, ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, ప్రభుత్వ భవిష్యత్తు కార్యాచరణపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం కింద ప్రతి తల్లికి రూ.15,000 అందిస్తోంది. భగవంతుడు కరుణించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైతే భవిష్యత్తులో ఈ సహాయాన్ని మరింత పెంచుతాం. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. ఐదేళ్ల కాలంలో 'గొడ్డలి పార్టీ' ఎన్నో అరాచకాలు సృష్టించింది. భూ రికార్డులను మార్చేసి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి చట్టాలతో ప్రజల ఆస్తులను గందరగోళంలోకి నెట్టింది. ఆ అరాచకాలను రాష్ట్ర ప్రజలంతా చూశారు, సరైన తీర్పు ఇచ్చారు. ఇకపై ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే' అని అన్నారు.

## నీట్ పేపర్ లీక్ కేసు- బయాలజీ

# లెక్చరర్ అరెస్ట్

**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్– యూజీ ప్రశ్నాపత్రం లీక్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మరో కీలక నిందితురాలిని అరెస్టు చేసింది. మహారాష్ట్రలోని పుణెకు చెందిన సీనియర్ బయాలజీ లెక్చరర్ మనీశా గురునాథ్ మందరేను దిల్లీలో సుదీర్ఘంగా విచారించిన అనంతరం అదుపులోకి తీసుకుంది. ఆమె నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఏర్పాటు చేసిన నీట్ ప్రశ్నాపత్ర రూపకల్పన కమిటీలో సభ్యురాలిగా పనిచేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కారణంగా బోటనీ, జువాలజీ ప్రశ్నాపత్రాలకు ఆమెకు పూర్తి స్థాయి యాక్సెస్ ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. సీబీఐ దర్యాప్తు ప్రకారం, మనీశా మందరే నీట్ పరీక్షకు ముందే కొంతమంది అభ్యర్థులను సంప్రదించి ప్రత్యేక కోచింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో ఇప్పటికే అరెస్టైన మరో నిందితురాలు మనీశా వాఘ్మారే సహకరించినట్లు అధికారులు చెబుతున్నారు. గత ఏప్రిల్ నెలలో పుణెలోని తన నివాసంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

## ధర్మేంద్ర ప్రధాన్ను

# బర్తరఫ్ చేయాలి



**న్యూ ఢిల్లీ :** నీట్' ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం దేశవ్యా ప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడి పడి ఉన్న ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ఘోర వైఫల్యానికి ప్రధాని మోదీ స్వయంగా వ్యక్తిగత బాధ్యత వహించాల ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సోషల్ మీడియా వేదికగా ఆయన ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.లీక్ కారణంగా 22 లక్షల మంది నీట్ అభ్యర్థుల శ్రమ వృథా అయ్యిందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయని ఆరోపించారు. నీట్ పరీక్షకు రెండు రోజుల ముందే ప్రశ్నపత్రం వాట్సాప్లో చలామణి అయిన విషయం దేశం మొత్తానికి తెలుసునని, అయితే ఈ విషయం తమకు తెలియదన్నట్లు ధర్మేంద్ర ప్రధాన్ అంటున్నారని ఆయన మండి పడ్డారు. అయితే, తప్పు జరిగిన ప్రతిసారి పేపర్ లీక్ మాఫియా ఎటువంటి శిక్షల్లేకుండా తప్పించు కుంటుంటే, నిజాయతీపరులైన విద్యా ర్థులు మాత్రం శిక్ష అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## నిమ్స్ ఆస్పత్రిపై తప్పుడు ప్రచారం..

# నమ్మొద్దు




**హైదరాబాద్:** నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ రాకెట్ అంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప ప్రజలను కోరారు. నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ దందా అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఈ తప్పుడు వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లక్షలాది మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్న ఓ ప్రతిష్టాత్మక ఆస్పత్రిపై బురదజల్లే కుట్రగా అభివర్ణించారు. ఇలాంటి కుట్రలు, వాటికి పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని నిమ్స్ డైరెక్టర్ సూచించారు. ఇక అసలు ఏం జరిగిందనే వివరాలను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వివరించారు.నిమ్స్ ఆస్పత్రిలో పనిచేసే ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి.. కిడ్నీ ఆపరేషన్ చేయిస్తానంటూ డబ్బులు తీసుకున్నట్లుగా ఓ రోగి నుంచి తమకు ఫిర్యాదు అందిందని నిమ్స్ డైరెక్టర్ తెలిపారు. ఈ ఫిర్యాదు గురించి పంజాగుట్ట పోలీసులకు సమాచారం అందించామని.. దీనిపై పోలీసుల విచారణ జరుగుతోందన్నారు. అయితే ఆస్పత్రి యాజమాన్యం ప్రాథమిక విచారణ అనంతరం.. ఆరోపణలు వచ్చిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుంచి తప్పించినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్ర అయినా ఉంటే.. వారి మీద కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అయితే కొంతమంది నిమ్స్ ఆస్పత్రి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న నిమ్స్ డైరెక్టర్ బీరప్ప.. ఈ విషయాన్ని కూడా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్వార్థపూరిత ప్రయోజనాల కోసం దురుద్దేశంతో అలాంటి వారు చేసే ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మరోవైపు రోగుల బలహీనతలను ఆసరాగా చేసుకుని.. కొంతమంది కేటుగాళ్లు దందాలకు పాల్పడుతున్నారని.. నిమ్స్ ఆస్పత్రిలో ఓ ఉద్యోగి ఇలా రోగుల నుంచి భారీగా వసూళ్లు చేస్తున్నారంటూ వార్తలు వచ్చాయి.

## పనికొచ్చే నాయకులుంటే

# అట్లుంటది



**హైదరాబాద్ :** కార్యక్రమంపై అవగాహన సదస్సులో భాగంగా నిర్వహించిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. సనత్ నగర్ నుంచి నిన్న సాయంత్రం నాకో చెల్లె ఫోన్ చేసింది. అన్నా నాకో చిన్న బిడ్డ ఉంది.. మూడు రోజుల నుంచి నీళ్లు వస్తలేవు. ట్యాంకర్ బుక్ చేసినా స్పందిస్తలేరని చెప్పిందని అన్నారు. ఇదే విషయమై తలసాని శ్రీనివాస్ యాదవ్ శ్రావణి అనే మహిళకు ఫోన్ చేసి కేటీఆర్తో మాట్లాడించారు.'శ్రీనన్నకు ఎందుకు ఫోన్ చేసినవ్ శ్రావణి.. ఏమైంది అని కేటీఆర్ అడిగారు. దానికి ఈ ఏరియాలో చాలా నీటి సమస్య ఉంది..మేం ఇటీవలే వనస్థలిపురం నుంచి ఎస్ఆర్ నగర్కు షిఫ్ట్ అయ్యాం. మా ఆఫీస్ అమీర్ పేట్లో. చాలా రోజుల నుంచి ఇక్కడ నీటి సమస్య ఉంది. ఎవరికి ఫోన్ చేసినా పని కావడం లేదంటే మరి శ్రీనన్న నంబర్ నీకెలా దొరికిందని కేటీఆర్ అడిగారు. దానికి ఆయన నంబర్ను గూగుల్లో వెతికిన అని చెప్పింది శ్రావణి.. ఫోన్ ఎత్తిండా అని కేటీఆర్ అడుగగా శ్రావణి మాట్లాడుతూ.. ఒక్కటే రింగ్.. నేననుకోలే అసలు అయితదని.. మరి శ్రీనన్నకు చెబితే ఏం చేసిండని కేటీఆర్ అడుగగా.. తక్షణమే ఇప్పుడే కాల్ చేయిస్తా అని అన్నవాళ్ల పీఏకు కాల్ చేసిండు. నాకు సరిగ్గా గంటన్నరలో ట్యాంకర్ నా ఇంటి ముందుందని చెప్పింది.ఆ వెంటనే పని చేసే నాయకులుంటే.. పనికొచ్చే నాయకులుంటే అట్లుంటది శ్రావణి అని' కేటీఆర్ చెప్పుకొచ్చారు. మహిళ ఎదుర్కొంటున్న నీటి సమస్యను క్షణాల్లోనే పరిష్కరించిన తీరుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది

# మొన్న షాద్ నగర్ నేడు తాండూరు మారని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం

**పేదప్రజలప్రాణాలతోచెలగాటమాడుతున్నటువంటి వైద్య సిబ్బంది తక్షణమే ఆ వైద్యులను వైద్యశాఖ అధికారులు విధుల నుండి సస్పెండ్ చేయాలి**

**ఎండి .ముస్తఫా తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు**



**నమస్తే భారత్ షాద్ నగర్ మే 16:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో దారుణం కనువిప్పు కానీ ప్రభుత్వ అధికారులు పేదవారిపై ఎందుకింత నిర్లక్ష్యం ప్రభుత్వ అధికారుల ఫిబ్రవరి 7న ప్రసవ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన భవ్య షాద్ నగర్ నియోజకవర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిండు నిర్లక్ష్యం ఒక మహిళా ప్రాణం మీదికి తెచ్చింది కాన్పు కోసం వచ్చిన మహిళకు వైద్యం చేసిన సిబ్బంది గర్భసంచిలోనే ప్యాడ్ మరిచిపోయిన ఘటన స్థానికంగా సంచలనం రేపుతుంది కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఫరూఖ్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న భవ్య ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది ఆ తర్వాత ఇంటికి వెళ్ళింది భవ్యకు ఆ క్షణం నుండి కడుపునొప్పి ప్రారంభమైంది రోజులు గడిచే కొద్దీ నొప్పి తో పాటు రక్తస్రావం బ్లీడింగ్ కూడా మొదలైంది. దీనిపై మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించగా వారి కేవలం మందులు రాసి ఇచ్చారు ఆ మందులు వాడిన నొప్పి తగ్గిన తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రి కూడా చూపించారు ఎంతమంది వైద్యులు చూపించిన స్కానింగ్ చేయించిన అసలు విషయం బయటకు పడలేదు ఇలా సుమారు మూడు నెలల పాటు ఆమె తీవ్రమైన నరకాయాత్ర అనుభవించింది వైద్యుల నిర్లక్ష్యం బయటపడింది ఎలా ఆమె మే 9వ తేదీ తమకు పరిచయం ఉన్న ఒక మహిళ డాక్టర్ను బాధితురాలు సంప్రదించింది సదరు డాక్టర్ భవ్యకు శూన్యంగా పరిశీలించి గర్భసంచిలో కాంతి సమయంలో వదిలేసిన ప్లాట్ బయటపడింది ప్యాడ్ లోపల ఉండి పోవడంతో పూర్తిగా పాడైపోయిన దుర్వాసనపై బయటకు రావడం కుటుంబ సభ్యులు మరియు డాక్టర్ నిర్లక్ష్యానికి మరికొన్ని రోజులు ఆలస్యమై ఉంటే కడుపులో ఇన్ఫెక్షన్ చోకి చనిపోయే ప్రమాదం ఉండేదని చెప్పవచ్చును సిబ్బంది ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అనే దానిపైన వివరించుకోవాలి . మొన్న భవ్య నేడు ఆర్తి బషీరాబాద్ మండలం నామంగి గ్రామానికి చెందిన ఆర్తి అనే గర్భిణీ తన మొదటి ఖాన్ను కోసం మే 3న భర్త రమేష్ తో కలిసి తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో చేరింది ఆమెకు వైద్యులు నార్మల్ డెలివరీ చేశారు బాబు పుట్టాడు అయితే మొదటి కాన్పు కావడంతో కాన్పు సమయంలో కడుపు లోపల కాటన్ పత్తి పెట్టేసి అలాగే కుట్లు వేశారు రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ జిల్లాలో వైద్యుల నిర్లక్ష్యాలు ప్రాణాలతో చెలగాట్లు మారుతున్నటువంటి ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన వారం రోజుల తర్వాత ఆర్తి తీవ్రమైన అనారోగ్యానికి గురైంది దీంతో ఆమె అత్తవారిల్లు ఉన్న కర్ణాటకలో కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లగా అక్కడ స్థానిక వైద్యులు పరీక్షించారు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా లోపల కాటన్ నుంచి కుట్లు పేడం వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ సోకింది వారు నిర్ధారి ఛద్దింతో అక్కడ వైద్యులు లోపాల ఉన్న కాటన్ తొలగించారు ఇన్ఫెక్షన్ తీవ్రం కావడంతో తీవ్రమైన జ్వరము విపరీతంగా రావడంతో బాధితులు మళ్లీ తాండ ప్రభుత్వాసుపత్రికి వచ్చారు అక్కడ చేరిన 48 గంటలు గడిచిన పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో జ్వరం తగ్గట్టుకోవడంతో దీంతో అక్కడి వైద్యులు బాత్యాహితంగా వ్యవహరిస్తూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకువెళ్ళమంటూ ఉచిత సలహాలు ఇచ్చి చేతులు వచ్చేశారు గత్యంతరమైన పరిస్థితిలో బాధితులు ఆర్తిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు ఇందుకు ఇలా జరుగుతుంది ప్రభుత్వం ఆస్పత్రుల్లో ఇలా జరగడానికి గల కారణమేమిటి వారి ఆలోచన విధానం ఏమిటి? ఇలాంటి పేదవారుకు తిననీకే లేకపోవడం ఆర్థిక స్థితిగతు సరిగా లేకపోవడం ఇవన్నీటికి కారణము ప్రభుత్వ అధికారుల లేకపోతే ప్రజలతో ప్రాణాలు చెలగాటమాడుతున్నట్టు వైద్య సిబ్బందిదా ఇప్పటికైనా కళ్ళు తెరుస్తుందా వైద్య అధికారుల బృందం లేకపోతే పేదవారి ప్రాణాలతో చెలగాటమాడుతుందా ఇప్పటికైనా మారాలి ప్రభుత్వము వైద్య ఆరోగ్యం పై ఇలా జరిగినటువంటి ఘటనపై తీవ్రంగా ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి ఇలాంటి నిర్లక్ష్య ధోరణికి ఈనాటి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది ఆరోగ్యశాఖ మంత్రివర్యులు కూడా దీనిపై వెంబడి స్పందించి అధికారులని బర్తరఫ్ చేయవలసిన అవసరం ఉంది పేదవారితో ప్రాణాలతోచెలగాటమాడుతున్నటువంటి వైద్య సిబ్బంది ఇప్పటికైనా కళ్లు తెరిచి తమ యొక్క ఆలోచన విధానాన్ని కన్ను తెరిస్తే బాగుంటుందని ప్రజాసంఘాల యొక్క అభిప్రాయం ఇప్పటికీ మారని కూడా వైద్య సిబ్బంది తీరు మారేదేలా మారుపొచ్చేదేలా దీనికి కారణము అధికారుల లేకపోతే ప్రజల స్పందించవలసిన అవసరం ఎంతగానో ఉంది ఇప్పటికైనా వైద్య వైద్య అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఉదాహరణ అని చెప్పవచ్చును ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా పట్టించుకోని ప్రభుత్వం ఇప్పటికైనా కన్ను తెరవాలని ఆశిస్తున్నాం.

# సైడ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ దాసరి రమేష్



**ఖానాపురం మే 16 (నమస్తే భారత్ ) :**
వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా రోడ్ల మీద నీరు నిలవకుండా సైడ్ డ్రైనేజీ నిర్మాణపు పనులను చేపట్టినట్లు ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. ఖానాపురం మండల కేంద్రంలోని హనుమాన్ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులకు సర్పంచ్ దాసరి రమేష్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ రోడ్ల పైన నీరు నిలవకుండా గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సైడ్ డ్రైనేజ్ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పర్మిషన్ తోనే ర్యాంపులు కట్టాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులందరూ కూడా గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు వార్డు సభ్యులు పల్నాటి నిర్మల కందుల రమ, శాఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, చలిగంటి మల్లికార్జున్, ఈలపొంగు కొమురమ్మ, మహమ్మద్ అజహర్, గుండ్లపల్లి మంజుల నాయకులు మచ్చిక అశోక్, డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, కామిశెట్టి సుధీర్, భూక్య నవీన్, తోటకూరి రాజు, మద్రి రామస్వామి, నూనెల కుమారస్వామి, నరహరి, పల్నాటి శ్రీను, కందుల సాంబయ్య, ఓర్సు రవి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విన్నతి పత్రం అందజేత

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య**







**నమస్తే భారత్ షాద్ నగర్ మే16:**కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఈడీయం చేస్తూ ఆయిల్ కంపెనీలు అన్నిటిని ప్రైవేటుపరం చేసి ఆయిల్ కంపెనీలు ఇష్టం వచ్చినట్టుగా ధరలు పెంచుతుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అని మండిపడ్డారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు దేశాన్ని ఏలే నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించి ధరలను నియంత్రించే విధంగా నరేంద్ర మోడీకి తలలో కనిపించైన చెప్పాలి అంబేద్కర్ అని వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రభుత్వం ఉన్నదా లేదా అన్నట్టుగా అనిపిస్తుందని వారన్నారుధరల మీద నియంత్రణ లేదు ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంబడి ధరలుపెంచి ప్రజలకు అధిక భారాన్ని మోపుతున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం కాదని ఇది కార్పొరేట్ బడా పెట్టుబడిదారుల ప్రభుత్వమని వారు ఆరోపించారు ఓడ ఎక్కిన తర్వాత ఓడ మల్లయ్య ఓడ దిగినంక బోడి మల్లయ్య అనే చందస్తంగా ప్రభుత్వ పాలన ఉందని సందర్భానుసారం ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్నినిలబెట్టుకోవడంతోపాటు ప్రజలం మోసగించే విద్య నరేంద్ర మోడీకి తప్ప ఇంతకుముందు పరిపాలన చేసిన ఏ ఒక్క ప్రధానమంత్రి కి లేదని అన్నారు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి ప్రజల మీద పారం మోపడం సరైనది కాదు అని మండిపడ్డారు పడ్డారు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలపై ప్రేమే ఉంటే ఆ భారాన్ని ప్రభుత్వం భరించాలి తప్ప ప్రజల మీద మోపకూడదని వారుఇతవు పలికారు ఇకనైనా పునరాలోచన చేసి పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ కొత్తూరు మండల ఏ ఐ టియు సి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి ఫరూక్నగర్ మండల నాయకులు రాములు గౌడ్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి

**-కెమిస్ట్ ఒ డ్రగ్గిస్ట్ భద్రాచలం**

**-భద్రాచలం లో బంద్ కరపత్రాల ఆవిష్కరణ**




**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:**
రోగులకు అవసరమైన ఔషధాలను విక్రయించే విధానంలో ఈ ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలని భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ డిమాండ్ చేశారు శనివారం స్థానిక జీయర్ మఠం లో దేశవ్యాప్త బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫార్మా రంగాన్ని ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై ఇప్పటికే విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ ఫార్మసీ విక్రయాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకొని నకిలీ ప్రిస్క్రిప్షన్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఉందని హెచ్చరించారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు.కోవిడ్ కాలంలో జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ను ఉపసంహరించుకోవడమే కాకుండా, దేశంలో ఈ ఫార్మసీ విధానాన్ని పూర్తి గా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేయాలని చేశారు. కార్యదర్శి నా

# అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి



**మున్సిపల్ చైర్మన్ కు సిపిఎం పార్టీ వినతి**

**నమస్తే భారత్ షాద్ నగర్ మే16 :**పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నారు నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్తితులు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పాదదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని వారు ఉన్నారు రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి“ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు --- దానిని వెంటనే అమలు చేయాలి!” ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బేగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.


# అకాల వర్షం కు భారీ చెట్లు నెలకొరిగాయి





**నమస్తే భారత్ ఒ ఉట్కూర్ మండలం**
ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో సాయంత్రం వచ్చిన అకాల వర్షంతో పాటు తీవ్రంగా గాలి వచ్చింది. గ్రామంలో కరెంట్ కు అంతరాయం కలిగింది.గ్రామస్తుల సమాచారం మేరకు గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు స్పందించి.ఆంజనేయ స్వామి గుడి దగ్గర మద్రి చెట్టు, వేపచెట్టు, విరిగి పడినవి అప్పుడు అప్పుడు వెళ్లి గ్రామ ప్రజల సహకారం తో విరిగిన చెట్లను తొలగించి, రాకపోకలు పునరుద్దరించడం,జరిగింది. గుడి దగ్గర నే వైర్ తెగిపడి ఉంది. వైర్ కలెక్షన్ తీసి పక్కకు పెట్టడం జరిగింది. ఊరు బయట రూముల సైడ్ నడిమింటి నర్సిములు చేనులో స్థంభం విరిగి పడింది. ట్రాన్సపార్మర్ దగ్గర కలెక్షన్ తీసి వేసాము. ధన్వాడ రూట్లో రాగిచెట్టు చిన్న నర్సిములు (సాయప్ప ) చేను దగ్గర చెట్లు విరిగి రోడ్డుకు పడితే రాకపోకలకు ఇబ్బంది అయితది అని చెట్లను తొలగించడం జరిగింది. అలాగే ముందుకు వెళ్తే పాతపల్లి తెలుగు వాళ్ల చేను దగ్గర,కంప చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడితే బైక్ లు, మనషులు రావడానికి చెట్టును నరికి రావడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ, కరెంట్ ను గ్రామంలో పునరుద్దరించడం, జరిగింది. గ్రామస్థులను కోరేది ఏంటి అనగా వర్షాకాలం సమిపిస్తున్నందున, స్థంబాలు, కానీ చెట్లను ముట్టుకోకుండా ఉండలని ముఖ్యంగా చిన్న పిల్లలను రాత్రిల బయటకు పంపకండి, వర్షానికి విష పురుగులు తిరుగుతుంటాయి. గ్రామస్థులు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# స్థలమెంచి.. సంచి ఉంచి



నాణ్యమైన చదువు అందరికీ ఇంకా అందలేదు కదా! దానికి తోడు నిరుద్యోగం ముదిరితే.. రెండు వైపులా కాలే కొవ్వొత్తిలా యువత పరిస్థితి తయారవ్వుతుంది కదా! పదిమంది చేసే పని ఒక్కరే చేయవచ్చని భుజాలు ఎగరేసుకోవడం కాదు. ఏనుగు పాదాల కింద ఎన్ని చీమలు నలిగిపోతాయో.. ఆర్థిక అసమానతలు, నిరక్షరాస్యత, నిరుద్యోగం, స్త్రీ వివక్ష, కులాల హెచ్చు తగ్గులు, మతాల విభేదాలు అవన్నీ కలగలిసి ప్రజల జీవితాల్ని ఇబ్బంది పాలుజేస్తాయా!? ప్రభుత్వమే కాదు, మనం కూడా దీర్ఘంగా ఆలోచించాలి..“ప్రపంచం మారుతోంది..
మనం మారకుంటే మనకి మనుగడ ఉండదు. ప్రపంచమంతా కృత్రిమ మేధ వైపు పరుగులు తీస్తోంది. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాలు పోతాయనేది ఉత్తమాట.
కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా ఈరకం మాటలు మామూలే. కొత్త ఉపాధి మార్గాలు వస్తాయి. ఈ అపోహలు పటాపంచలవుతాయి. శాస్త్రీయ దృక్పథంతో, తక్కువ మానవ వనరులతో మనల్ని విజయపు అంచులకు తీసుకెళ్లే ఈ మేధ వల్ల మనకి సమయం ఆదా, వేగం, కచ్చితత్వం ఎక్కువ ఉంటుంది. నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు, ఉత్పత్తిని పెంచేందుకు దీన్ని ఉపయోగించుకోకపోతే మనం మార్కెట్‌లో నిలబడలేం. కాదు కాదు.. అసలు మార్కెట్‌లోనే ఉండం” ఉపన్యాసం ఇస్తున్నాడు ధర్మకీర్తి.కృత్రిమ మేధను ‘దే ఆఫ్ డిమాండ్’గా అభివర్ణిస్తూ వ్యక్తిత్వ వికాస నిపుణుడైన ధర్మకీర్తి తనదైన శైలిలో చెబుతూ ఉన్నాడు. ఓ పెద్ద కార్పొరేట్ సంస్థ తమ ఉన్నతాధికారులకు తిరుపతిలో ఒక స్టార్ హోటల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం అది. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో రకరకాల మోటివేషనల్ వీడియోలతో అదరగొట్టాడు. వంద నిమిషాల తరగతి పూర్తి అయ్యాక, అయిదు నిమిషాలపాటు ఒకే చప్పట్లు.
ప్పారని చాలామంది ధర్మకీర్తి దగ్గరికి వచ్చి షేక్ హ్యాండ్లు ఇచ్చారు. సెల్ఫీలు తీసుకున్నారు. చక్కటి విందు అనంతరం రాత్రికి విడిది చేసే హోటల్ గదికి కారు ఏర్పాటు చేశారు.
కారు ఎక్కి కూర్చున్నాడు. కారు కదులుతోంది. వెనుక సీటులో కూర్చున్నాడు ధర్మకీర్తి.మొబైల్ తెరిచి మీటింగ్ సమయంలో తీసుకున్న ఫొటోలను తృప్తిగా చూసుకున్నాడు. కార్పొరేట్ సంస్థవారు ఇచ్చిన చెక్కు కరెక్టుగా ఉందో లేదో చూసుకుందామని కవర్ తెరిచి చూశాడు. వంద నిమిషాల క్లాసుకి వారిచ్చిన అక్షరాల లక్ష రూపాయల చెక్కులో అక్షరాలు, సంఖ్యలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకున్నాడు.తన స్వంత ఊరు కామారెడ్డి అయితే, హైదరాబాద్‌లో స్థిర నివాసం. ఇలా కార్పొరేట్ సంస్థల అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాడు. ఎక్కడ జరిగినా హైదరాబాద్ నుంచి విమాన ఖర్చులు, హోటల్ ఖర్చులు సంస్థలే పెట్టుకుంటాయి. ఆంధ్ర, తెలంగాణాలలోనే కాదు, చెన్నై, బెంగళూరు, బొంబాయి, పూనా, కలకత్తాలలో కూడా శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటాడు. సంవత్సర ఆదాయం పాతిక లక్షల పైమాటే.దారిలో పెద్ద ఆలయ గాలి గోపురం కనిపించింది.ఆసక్తిగా గోపురాన్ని చూస్తూ ఉంటే, డ్రైవర్ కలుగజేసుకుని..“ఇది గోవిందరాజ స్వామిగుడి సార్. వేంకటేశ్వర స్వామి అన్నగారు. ఇక్కడ స్వామి పడుకుని ఉంటారు. మూల విగ్రహం మట్టితో చేసి ఉండటం వల్ల ఇక్కడ స్వామికి అభిషేకం చేయరు” అని చెప్పాడు.“అలాగా”.. ఆసక్తిగా అన్నాడు ధర్మకీర్తి.
“అంతేకాదు సార్. ఈ గుడికి మంచి స్థల పురాణం కూడా ఉంది. అది ఏమిటంటే వేంకటేశ్వర స్వామి తన పెళ్లికోసం కుబేరుడి దగ్గర అప్పు చేస్తాడు. ఆ అప్పు కోసం వడ్డీని గోవిందరాజ స్వామి బల్ల (కొలత పాత్ర)తో బంగారు నాణేలను కొలిచి ఏరోజుకారోజు ఇచ్చేవాడు. అలా కొలిచికొలిచి ఎంత ఇచ్చినా అప్పు అలాగే ఉండి పోయింది. కొలిచి ఇచ్చిన గోవిందరాజస్వామి అలసి బల్లను తలకింద దిండులాగా “అయితే కొండ మీది స్వామివారి అప్పు ఇంకా తీరలేదన్నమాట. ఆశ్చర్యం.. డబ్బు ఎంత విలువైనది. ఆ దేవదేవుడికి సైతం ఆ బాధలు తప్పలేదన్నమాట”కారు టర్నింగ్ తిరుగుతోంది. ధబీమని ఓ ఆడమనిషి కారు ముందర పడింది.డ్రైవర్ సడెన్‌గా బ్రేక్ వేసి కారు ఆపాడు.ఇద్దరు ఆడవాళ్లు గట్టిగట్టిగా అరుసుకుంటూ ఉన్నారు.“నేను సాయంత్రమే పెట్టిపోయాను నా సంచి. నువ్వు దాన్ని తీసి పారేసి నీ దుప్పటి పరిచినావు. నీకు బుద్ధి ఉందా లేదా?” అని అడుగుతోంది ఒకామె.
“ప్రతి పండుగకీ నేను అక్కడే వ్యాపారం చేసుకుంటాను. నువ్వు నా స్థలంలోకి వచ్చి గుడ్డి దబాయింపులు దబాయిస్తా ఉండావు” అంటోంది తెల్లచీర కట్టినామె.“ఏం జరుగుతోంది? అక్కడ” అని అడిగాడు ధర్మకీర్తి. కారు అద్దం దించి చూస్తే.. రోడ్డుకిరువైపులా పట్టలు, పేపర్లు, గుడ్డలు పెట్టి ఉన్నాయి.“ఏమిటది?” అని డ్రైవర్‌ను మళ్లీ అడిగాడు.“రేపు వినాయక చవితి సార్. పల్లెలనుంచి ఆకులు, మామిడి కొమ్మలు, అరటి ఆకులు, చెరుకు గడలు, పూలు, పత్రి, టెంకాయలు తెచ్చి అమ్ముకుంటారు. చుట్టు పక్కల ఉన్న పల్లెలనుంచి చాలామంది ఆడవాళ్లు ఈ పండుగలప్పుడు వచ్చి వ్యాపారం చేస్తారు. పెద్ద మార్కెట్‌లోకి వెళ్లి అమ్ముకోవడానికి కుదరదు. అందుకని రోడ్ల మీదే అమ్ముకుంటారు. ఆ రోడ్డు మీద ముందురోజు మధ్యాహ్నంనుంచే తమ స్థలాలను రిజర్వు చేసుకుంటారు. దానికి సంబంధించిన గొడవ ఇది”.“మగవాళ్లు రారా?” అని అడిగాడు.“ఎందుకు రారు, వస్తారు. అయితే ఆడవాళ్లే ఎక్కువ. భర్తలు చనిపోయినవాళ్లు, భర్తలు వదిలేసినవాళ్లు, ఆరోగ్యం సరిగా లేనివాళ్లు, ఎక్కువ కష్టం చేయలేనివాళ్లు ఎక్కువగా వస్తారు”
“రోజంతా వ్యాపారం చేస్తే, వారికి ఎంత వస్తుంది?”“ఖర్చులంతా పోను వంద మిగిలినా సంతోషిస్తారు. మన హిందువులకి అటూఇటూ నెలకో పండుగైనా వస్తుంది కదా! పండుగ వచ్చిన ప్రతివారం వీళ్లకి పండుగే. సంక్రాంతి, ఉగాది, శ్రీరామ నవమి, విజయదశమి, బ్రహ్మోత్సవ శనివారాలు, దీపావళి, ఇంకా స్థానిక విశేషాల సమయాల్లో వీరు అంతో ఇంతో సంపాదించుకుంటారు”“అలాగా!అప్పటికే హోటల్ వచ్చింది. కారు దిగి, లోపలికి వెళ్లాడు ధర్మకీర్తి. ఎందుకో.. సరిగా నిద్ర పట్టలేదు ధర్మకీర్తికి.మంచం మీద పడుకుని దొర్లుతూనే ఉన్నాడు. బయట ఏదో గొడవగా అనిపిస్తే సిట్ అవుట్‌లోకి వచ్చాడు.ఇద్దరు పిల్లలు గట్టిగట్టిగా అరుసుకుంటూ ఉన్నారు. జారుతున్న నిఁరగుతోంది. ధబీమని ఓ ఆడమనిషి కారు ముందర పడింది.డ్రైవర్ సడెన్‌గా బ్రేక్ వేసి కారు ఆపాడు.ఇద్దరు ఆడవాళ్లు గట్టిగట్టిగా అరుసుకుంటూ ఉన్నారు.“నేను సాయంత్రమే పెట్టిపోయాను నా సంచి. నువ్వు దాన్ని తీసి పారేసి నీ దుప్పటి పరిచినావు. నీకు బుద్ధి ఉందా లేదా?” అని అడుగుతోంది ఒకామె.“ప్రతి పండుగకీ నేను అక్కడే వ్యాపారం చేసుకుంటాను. నువ్వు నా స్థలంలోకి వచ్చి గుడ్డి దబాయింపులు దబాయిస్తా ఉండావు” అంటోంది తెల్లచీర కట్టినామె.“ఏం జరుగుతోంది? అక్కడ” అని అడిగాడు ధర్మకీర్తి. ఉన్నాయి.“ఏమిటది?” అని డ్రైవర్‌ను మళ్లీ అడిగాడు.“రేపు వినాయక చవితి సార్. పల్లెలనుంచి ఆకులు, మామిడి కొమ్మలు, అరటి ఆకులు, చెరుకు గడలు, పూలు, పత్రి, టెంకాయలు తెచ్చి అమ్ముకుంటారు. చుట్టు పక్కల ఉన్న పల్లెలనుంచి చాలామంది ఆడవాళ్లు ఈ పండుగలప్పుడు వచ్చి వ్యాపారం చేస్తారు. పెద్ద మార్కెట్‌లోకి వెళ్లి అమ్ముకోవడానికి కుదరదు. అందుకని రోడ్ల మీదే అమ్ముకుంటారు. ఆ రోడ్డు మీద ముందురోజు మధ్యాహ్నంనుంచే తమ స్థలాలను రిజర్వు చేసుకుంటారు. దానికి సంబంధించిన గొడవ ఇది”.“మగవాళ్లు రారా?” అని అడిగాడు.“ఎందుకు రారు, వస్తారు. అయితే ఆడవాళ్లే ఎక్కువ. భర్తలు చనిపోయినవాళ్లు, భర్తలు వదిలేసినవాళ్లు, ఆరోగ్యం సరిగా లేనివాళ్లు, ఎక్కువ కష్టం చేయలేనివాళ్లు ఎక్కువగా వస్తారు”
“రోజంతా వ్యాపారం చేస్తే, వారికి ఎంత వస్తుంది?”“ఖర్చులంతా పోను వంద మిగిలినా సంతోషిస్తారు. మన్కరు ఎగేసుకుంటూ ఒకడు..“ఒరేయ్! మా అమ్మకు ఒళ్లు బాలేదురా. గర్భసంచి తీసేశారు. డబ్బుకు చాలా ఇబ్బందిగా ఉంది. అన్నానికి కూడా కష్టంగా ఉంది. అందుకనే ఈరోజు బడికి శెలవు పెట్టి ఆకులన్నీ తెచ్చాను. ఈ ఒక్కరోజు నాకు ఈ స్థలాన్ని ఇవ్వరా”“నీ కష్టాలు నువ్వు చెప్పినావు. మా కష్టాలు మాత్రం తక్కువగా ఉన్నాయా? నీకు మీ నాన్న అయినా ఉన్నాడు. మా నాన్న మమ్మల్ని వదిలేసి పదేండ్లు అయ్యింది. మా అమ్మకి పక్షవాతం వచ్చింది. పది ఫెయిలై, పది రూపాయల నోటు కనిపించబోతుందా!? అని అల్లాడుతూ ఉన్నాను. నువ్వు ఎక్కడైనా వేరే స్థలం చూసుకో..” అని చెప్పి కట్టె తీసుకుని తరిమాడు ప్యాంటు వేసిన పిల్లవాడు. ఏడ్చుకుంటూ వేరే స్థలాన్ని వెదుక్కుంటూ పరుగులు తీశాడు నిక్కరేసిన పిల్లవాడు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ సంధ్య పి.హెచ్.సి.చించోడు








**నమస్తే భారత్ షాద్ నగర్ మే16:** భారతదేశంలో ప్రతి సంవత్సరం మే 16వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ డెంగు దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు లో డాక్టర్ సంధ్య ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ హెల్త్ ఎడ్యుకేట్ ఆర్ జె శ్రీనివాసులు డెంగు వ్యాధి నివారణ గురించి దోమల నివారణ గురించి స్లోగన్స్ చెప్పుకుంటూ ర్యాలీని చించోడు గ్రామంలో ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటెడ్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ డెంగ్యూ ఒక ప్రమాదకరమైన వైరల్ జ్వరము అని, ఇది డెంగ్యూ ఫేవర్ వ్యాధిని కలిగించే ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. డెంగ్యూ వచ్చినప్పుడు అధిక జ్వరం తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనుక నొప్పి శరీరం నొప్పులు వాంతులు మరియు చర్మంపై ఎర్రటి మచ్చలు కనిపిస్తాయి అని, కొన్ని సందర్భాల్లో ఇది ప్రాణాపాయం కూడా కలిగించవచ్చు అని జె.శ్రీనివాసులు చెప్పారు.అందుకే ముందు జాగ్రత్తలు చాలా అవసరమని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం, నీటి ట్యాంకులు మరియు పాత్రలను మూతపెట్టడం, పాత టైర్లు మరియు కొబ్బరి చెక్కలలో నీరు నిల్వ కాకుండా తొలగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి డాక్టర్ ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలో పరిశుభ్రత పాటించడం ద్వారా డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. చివరగా నేను చెప్పేది ఒకటే అని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు “డెంగ్యూ పై అవగాహన పెంచుదాం.దోమల పెరుగుదలను అరికడుదాం.ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం.”చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్. హెచ్. పి . వైద్య అధికారులు డాక్టర్ సంధ్య ,డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ, ఏఎన్ఎంలు లలిత, మధువాణి, హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసులు, మణెమ్మ మరియు ఆశలు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

**ఖానాపురం మే16 (నమస్తే భారత్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ,దోమల నివారణ మరియు దోమలను నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మే 16న ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖజాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.డెంగ్యూ వ్యాధి అనేది ప్రధానంగా నీరు నిలువ ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేసే ఈడిస్ ఈజిప్ట్ దోమ ద్వారా వ్యాపించే ఒక వైరల్ ఇన్ఫెక్షన్ అని ,వర్షాకాలంలో మరియు తేమతో కూడిన నేలల్లో కేసులు గణనీయంగా పెరుగుతాయన్నారు.వ్యాధి ప్రబలకుండా నివారించడానికి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ చేయవచ్చునిపరి సరాలను పరిశీలించండి , శుభ్రంచేయండి ,కప్పిఉంచండి అనే




థీమ్ ద్వారా సమాజ భాగస్వామ్యంతో దోమల నియంత్రణ చేపట్టవచ్చని తెలియజేశారు.నిలువ ఉన్న నీటిని తొలగించడం, దోమల జీవిత చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి బోండా లు పాత టైర్లను తీసివేయడం మీరు నిల్వ ఉన్న పాత్రలను వారానికి రెండు సార్లు శుభ్రం చేయడం ద్వారాపగటిపూట కుట్టే దోమలను బారి నుండి రక్షణ పొందడానికి దోమలు నివారణ మందులు వాడడం, కిటికీలకు దోమ తెరలు వాడడం పొడవైన దుస్తులు ధరించడం వల్ల దోమ కాటు నుండి రక్షణ కలుగుతుందనితెలిపారు. అధిక జ్వరం తీవ్రమైన తలనొప్పి, కండరాలు నొప్పులు, దద్దుర్లు వంటివి సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని,హేమలత,సబితఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి వైద్య సిబ్బంది భాస్కర్, ఫరోషిని, విజయరాణి,వినోద,జ్యోతి, రమాదేవి, హరికిషన్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఐన ఆగని “మట్టి దందా”

- యథేచ్ఛగా మొరం దందా
- పట్టించుకోని అధికారులు



**ఖానాపురం మే16 ( నమస్తే భారత్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది .ఖానాపురం మండలంలోని బుధరావుపేట ,మంగళావారిపేట , పరిసర ప్రాంతాలలోని అటవీ భూములు ,అసైన్డ్ భూములలో అనుమతులు లేకుండా మట్టి త్రవ్వి అక్రమంగా తరలించి మొరం వ్యాపారం జోరుగా సాగించారు. ఈక్రమంలో పలు ఫిర్యాదులు అందడంతో స్థానిక పోలీసులు మొరం వ్యాపారం సాగించే 9మందిని గుర్తించారు. వారిని గత నెల20న రూ.లక్ష పూచీకత్తుపై తహశీల్దార్ రమేష్ ముందు బైండోవర్ చేశారు. ఐనప్పటికి మట్టి దందా



యథావిధిగా సాగుతోందని పలువురు విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో భారీగా మట్టిని తరలిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. మొరం స్మగ్లర్లు బైండోవర్ ఐనప్పటికి రైతుల పేరుతో ఫామాయిల్ తోటలో దారులకు మొరం పోయడానికి అనుమతులు తీసుకుని దుర్వినియోగానికి పాల్పడుతూ తమ దందాను సాగిస్తున్నట్లు తెలిసింది. గ్రామాలలోని పలువురికి మట్టి విక్రయాలు సాగించారు.కొంతమంది రైతులను అధికారుల వద్దకు పంపి పామాయిల్ తోటకు మట్టి దారుల వంకతో అనుమతులు పొందిన మొరం స్మగ్లర్ వారి తరపున వ్యవహరించే వ్యక్తులు, ఈ అనుమతులను దుర్వినియోగం చేస్తూ, తమ తోటలకు అవసరమైన దానికంటే ఎక్కువ మొరం తవ్వి, దానిని బయటి మార్కెట్‌లో అక్రమంగా విక్రయిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లుతోంది. ప్రభుత్వానికి ఒక క్యూబిక్ మీటరుకు 150 రూపాయలు ప్రభుత్వానికి చెల్లించవలసి ఉండగా దానిని రైతుల పేరుతో ఎగనామం పెడుతున్నారు.ఉదాహరణకు ఒక ట్రాక్టర్లులో మూడు క్యూబిక్లి మీటర్లు450/- ఒక టిప్పర్ కు 18 క్యూబిక్ మీటర్లు 2700 రూపాయలు ఉండగా దానిని రైతుల పేరుతో తవ్వకాలకు సరైన పన్నులు చెల్లించకపోవడం, అనుమతులను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతోంది. అంతేకాకుండా, ఈ అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతోంది. అటవీ ప్రాంతాలు, వ్యవసాయ భూములు దెబ్బతినడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అంతేగాక గత రెండు రోజులుగా రాత్రింబవళు ్ర అక్రమంగా మట్టి రవాణా సాగుతుంది. ఖానాపురం మండలంలోని వేపచెట్టు తండా సమీపంలో మట్టి త్రవ్వకాలపై అందిన సమాచారం మేరకు పోలీసులు అట్టి వాహానాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇట్టి సంఘటనపై పోలీసుల నుండి సమాచారం అందాల్సి ఉంది. అధికారులు ఈ అక్రమ వ్యాపారంపై దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులను దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం, మొరం తవ్వకాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం ద్వారా ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో దిశా సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**నమస్తే భారత్ షాద్ నగర్ మే 16:** డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇవాళ జరిగిన ఈ మీటింగ్ లో చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కలెక్టర్ నారాయణ రెడ్డి ,శాసన సభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)కిరణ్మయి,అదనపు కలెక్టర్



(రెవెన్యూ) చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు అవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. 45 శాఖల పరిధిలో కొనసాగుతున్న కార్యక్రమాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాజకీయాలకు అతీతంగా పథకాలను పారదర్శకంగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఫోకస్ పెట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పుష్కలంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని డెవలప్మెంట్ సాధించాలని అన్నారు.

# ఉప్పరపల్లి గ్రామంలో మానవత్వాన్ని చాటిన



## సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు

**నమస్తే భారత్ :-కేసముద్రం**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలుసుకొని పరమార్శించిన సమ్మిగౌడ్ కి ఆ మరుసటి రోజు ధనమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితి త స్థానిక వార్డు సభ్యులు పద్మవెంకన్న, తండ సంపత్ లు మరియు ఫౌండేషన్ సభ్యులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ కి విషయం తెలియజేయజేసి కొంత సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ 75 కిలోల బియ్యాన్ని వారి ఫౌండేషన్ అనుచరులతో స్థానిక గ్రామ వార్డు సభ్యులు, పెద్దల ద్వారా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.సమస్యల సమయంలో తోడు నిలిచే వారే నిజమైన మనుషులు" అని సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కుటుంబానికి సమ్మిగౌడ్ ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.నాగేంద్ర చారి తో పాటు ఆమె కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలకు ఫౌండేషన్ సభ్యులు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమం లో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్,9వ వార్డ్ సభ్యులు తండా సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,అడప రమేష్, నాలాగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్,తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు పాల్గొన్నారు

# దిశ అంటే ఒక మార్గం, అభివృద్ధి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, దిశ చైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.**






**నమస్తే భారత్ షాద్ నగర్ మే 16:**
శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయితీ రాజ్, శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, పరిశ్రమలు, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ, ఉద్యానవన, మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, జాతీయ రహదారులు, గృహ నిర్మాణ శాఖ, మార్కెటింగ్, అటవీ, ఇరిగేషన్, ఆర్అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,వాటి ప్రయోజనాలు, ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామాలు, మండల, పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీలలో టీచర్లు, సిబ్బంది కొరత లేకుండా చూడాలని, అంగన్వాడీ పిల్లలకు పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గుడ్డుతో పాటు పాలు అందించాలని, జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు. జిల్లాలో అక్రమ మైనింగ్ లు జరగకుండా చూడాలని మైనింగ్ అధికారికి సూచించారు. జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని, తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు. ముద్ర, విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన, ఇతర రహదారులను పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. జిల్లాలో పాడి ఉత్పత్తి అధికంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారికి సూచించారు. జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా, ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు, సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.దిశ సమావేశంలో పాల్గొన్న షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకరయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ, కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దిశ సమావేశంలో షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకరయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కొమ్మిశెట్టి కిరణ్మయి, డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, మున్సిపల్ కమిషనర్లు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా .

# క్రెడిట్ కార్డు ఇస్తామని మోసాలు.. సైబర్ నేరగాళ్ల అరెస్ట్



**హైదరాబాద్, మే 16:** క్రెడిట్ కార్డులు ఇప్పిస్తామంటూ అమాయకులను బురిడీ కొట్టించి, లక్షలాది రూపాయల వసూళ్లకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. దేశవ్యాప్తంగా పలువురిని మోసం చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఈ ముఠా కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు.. చివరకు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ముఠాకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరిస్తున్న మరో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ కేసుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. నిందితులు బ్యాంకు ప్రతినిధ లమ ంటూ బాధితులకు ఫోన్లు చేసి, తక్కువ వడ్డీ రేట్లకు క్రెడిట్ కార్డులను మంజూరు చేయి స్తామని నమ్మించేవారు. వారి మాటలను నిజమని నమ్మి ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఛార్జీల పేరిట బాధితులు పంపిన డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. ఆ తర్వాత ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకుని పరారయ్యేవారు. బాధితుల నుంచి అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం.. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల ఐపీ అడ్రస్‌లు, మొబైల్ లొకేషన్ల ఆధారంగా వారు బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ప్రత్యేక పోలీసు బృందం నిందితులను అరెస్ట్ చేసింది. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా సూత్రధారులు ఉన్నారా, అలాగే పోలీసులు వెల్లడించారు.

# నైరుతి రుతు పవనాల రాకపై కీలక అప్డేట్.. తెలంగాణను ఎప్పుడు తాకుతాయంటే..

**హైదరాబాద్ :**తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఐదు రోజులు ముందుగానే.. అంటే మే 26 నాటికే కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ప్రకటించింది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇది మే 22 నుంచి 30 మధ్య మారవచ్చునని పేర్కొంది. ఈ లెక్కన తెలంగాణను జూన్ 1 లేదా 2వ తేదీల్లో రుతుపవనాలు పలకరి ంచనున్నాయి. అయితే ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షపాతం సాధారణం కంటే కొంచెం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.మాడు పగిలే ఎండలు, ఉక్కపోతతో అల్లా డిపోతున్న తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ విభాగం ఎట్టకేలకు చల్లని కబురు చెప్పింది. దేశ వ్యవసాయ రంగానికి వెన్నెముక లాంటి నైరుతి



రుతుపవనాలు ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందే దేశంలోకి ప్రవేశిం చనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని తాకే రుతుపవనాలు.. ఈసారి ఐదు రోజులు ముందుగానే అంటే మే 26 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. వాతావరణంలో వస్తున్న మార్పుల ఆధారంగా మే 22 నుంచి మే 30 మధ్య కాలంలో ఎప్పుడైనా ఇవి కేరళ తీరాన్ని తాకవచ్చని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో తెలంగాణకు సైతం రుతుపవనాల రాక ముందస్తుగానే ఉండబోతోంది. సాధా రణంగా కేరళ తీరాన్ని తాకిన ఐదు రోజుల తర్వాత రుతుపవనాలు రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లోకి ప్రవేశిస్తాయి. గతేడాది వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే.. మే 24న కేరళను తాకిన రుతుపవనాలు మే 31 నాటికి తెలంగాణను పలకరించాయి. ప్ర స్తుత అంచనాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ 1 లేదా రెండో తేదీ నాటికే తెలం గాణవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ముందస్తు రుతుపవనాల రాకతో తీవ్రమైన ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు, సాగు పనులకు సిద్ధమవుతున్న రైతులకు పెద్ద ఊరట లభించినట్లయింది.అయితే, వర్షపాతం విషయంలో వాతావరణ శాఖ ఒక కీలక హెచ్చరికను కూడా జారీ చేసింది. ఈ ఏడాది రుతుపవనాల కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే కొంచెం తక్కువగా వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఐఎండీ అభిప్రాయపడింది. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న ఎల్ నినో పరిస్థితులే దీనికి ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా ఈ వర్షాకాలంలో సగటున 80 సెంటీమీటర్ల వర్షపాతం కురిసే అవకాశం ఉండగా.. 1971-2020 మధ్య కాలానికి సంబంధించిన దీర్ఘకాలిక సగటు 87 సెంటీమీటర్లుగా ఉంది. ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ.. ముందస్తు రుతుపవనాల రాక సాగు పనులకు సానుకూలంగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు.మరోవైపు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండల తీవ్రత గరిష్ట స్థాయికి చేరింది. శుక్రవారం పగటిపూట అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లా నమోదైంది.


# తెలంగాణలో జూన్ 25 నుంచి ప్రారంభం: సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్, మే 16:** దేశ వ్యాప్తంగా ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్వో ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు ' సదుపాయం కల్పించినట్లు చెప్పారు.
ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు.




పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు.
2002లో రాష్ట్రంలో చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా ౹ా×=పై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణం.. వృద్ధుల దారుణ హత్య..



**రంగారెడ్డి:** మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన వారి మృతదేహాలను పరిశీలించారు. అయితే, మృతులను తాండూరులో అదృశ్యమైన ఇద్దరు వృద్ధులుగా పోలీసులు గుర్తించారు.వీరి వయసు దాదాపు 60 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. బాధితులను వికారాబాద్ నుంచి తీసుకొచ్చి ఫామ్‌హౌస్‌లో హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫైనాన్స్ డబ్బుల విషయంలోనే వీరి హత్య జరిగినట్లు భావిస్తున్నారు. డబ్బు ఇస్తామని పిలిచి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# రాహుల్ గాంధీని కలిశా.. మంత్రి పదవి కోరా: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని.. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు.గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజ కవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు.

# సీఏ విద్యార్థి జనార్దన్ మృతిపై వీడిన మిస్టరీ.. కీలక వివరాలు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్:** మియాపూర్ ప్రాంతంలో సీఏ విద్యార్థి జనార్దన్ మృతి కేసులో పోలీసులు కీలక వివరాలు వెల్లడించారు. మొదట ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, దర్యాప్తు అనంతరం ఇది ఆత్మహత్యేనని పోలీసులు నిర్ధారించారు.
కాగా, కర్నూలు జిల్లా ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఆంజనేయులు కుమారుడు జనార్దన్ (27) చెన్నైలో సీఏ చదువుతున్నాడు. చివరి సంవత్సరం పరీక్షలు రాయకపోవడంతో పాటు కొన్ని సబ్జెక్టుల్లో బ్యాక్‌లాగ్స్ ఉండటంతో మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో మియాపూర్ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్‌లో నివసిస్తున్న తన స్నేహితుల వద్దకు వచ్చి ఉంటున్నాడు.గురువారం సాయంత్రం గదిలో ఒంటరిగా ఉన్న సమయంలో జనార్దన్ తన గదిలో ఉరివేసుకుని మృతిచెందిన స్థితిలో కనిపించాడు. స్నేహితులు అతడిని ఆ స్థితిలో చూసి వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. అయితే గది మొత్తం రక్తంతో నిండిపోవడం కుటుంబ సభ్యుల్లో అనుమానాలకు దారితీసింది. ఒకవైపు ఉరివేసుకున్న స్థితిలో ఉండగా, మరోవైపు గదిలో రక్తపు మరకలు ఎక్కువగా కనిపించడంతో తల్లిదండ్రులు మృతిపై



సందేహాలు వ్యక్తం చేశారు.పోలీసులు ఘటనపై విచారణ చేపట్టి, సూసైడ్ నోట్‌తో పాటు ఇతర ఆధారాల ఆధారంగా ఇది ఆత్మహత్యేనని ప్రాథమికంగా నిర్ధారించారు. జనార్దన్ ముందుగా తన నాలుక కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు, అనంతరం లుంగీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. జనార్దన్ రెండు పేజీల సూసైడ్ నోట్ రాసినట్లు గుర్తించారు.
ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ కొనసాగిస్తున్నారు.

ఆదివారం,
మే 17, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# రైతులకు గుడ్ న్యూస్.. మే 26న కేరళను తాకనున్న రుతుపవనాలు



**విశాఖపట్నం, మే 16:** దేశవ్యాప్తంగా రైతులు ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాకపై వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. సాధారణంగా మే 26 ప్రాంతంలో కేరళను తాకే నైరుతి రుతుపవనాలు ఈసారి నాలుగు రోజుల ముందుగానో లేదా నాలుగు రోజుల ఆలస్యంగానో కేరళలో ప్రవేశించే అవకాశముందని ఐఎండీ అధికారులు తెలిపారు. ఇప్పటికే రుతుపవనాలు అండమాన్ ప్రాంతంలోకి ప్రవేశించగా, క్రమంగా మరిన్ని ప్రాంతాలకు విస్తరించే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. వచ్చే మూడు నుంచి నాలుగు రోజుల్లో ఆగ్నేయ అరేబియా సముద్రం, నైరుతి మరియు ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు మరింత బలపడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తూర్పు మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి కూడా రుతుపవనాలు విస్తరించే సూచనలు ఉన్నట్లు తెలిపింది. ఇక మరోవైపు పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావం కొనసాగుతూనే ఉంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడటం వల్ల అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఈ వాతావరణ పరిస్థితుల ప్రభావంతో తమిళనాడులో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం ఎక్కువ ప్రాంతాల్లో పొడి వాతావరణమే కొనసాగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒకటి నుంచి రెండు డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని హెచ్చరించింది. అయితే అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన చిరు జల్లులు పడే అవకాశం కూడా ఉందని అధికారులు సూచించారు. పెరుగుతున్న ఎండలు, ఉక్కపోత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లవద్దని వైద్యులు సూచిస్తున్నారు. మరోవైపు రైతులు మాత్రం నైరుతి రుతుపవనాల రాకపై ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈసారి వర్షాలు సాధారణంగా నమోదైతే ఖరీఫ్ సాగుకు ఊతమిస్తాయని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వివిధ ప్రాంతాల్లో చోరీలు.. ముగ్గురి అరెస్ట్



**అనకాపల్లి జిల్లా, మే 16:** వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డ ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అనకాపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.60 లక్షల విలువచేసే 450 గ్రాముల బంగారు, 250 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి జిల్లా కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం నిర్వహించి పట్టుబడ్డ దొంగల వివరాలను తెలియజేశారు. మునగపాక మండలం వెంకటాపురంలో ఈనెల 2వ తేదీన ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డ సంఘటనలో కె.కోటిపాడు మండలానికి చెందిన రొంగలి ప్రకాష్, సిరికి విజయ్ కుమార్, అక్కయ్యపాలెంకు చెందిన వినయ్ కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.


# ప్రధాని పిలుపుతోనే ఆన్‌లైన్‌లో టీడీపీ మహానాడు: మంత్రి కొల్లురవీంద్ర




**కృష్ణాజిల్లా, మే 16:** పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. చర్యలు తప్పవు...నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఢిల్లీ వీధుల్లో 'సైకిల్ ఎంపీ' సందడి.. కలిశెట్టి దార్శనికతకు నెటిజన్ల సలామ్!

**ఢిల్లీ, మే 16:** దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను గుర్తించి ప్రధాని నరేంద్ర మోదీ ఇంధనం పొదుపు చేయాలని సూచించిన సంగతి తెలిసిందే. ప్రధాని పిలుపు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు తమ కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అలానే పలువురు ప్రజాప్రతినిధులు కూడా ఇంధన పొదుపు పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేరు సోషల్ మీడియాలో మార్మోగుతోంది. ఇంధన పొదుపు గురించి మోదీ చెప్పక ముందే అప్పలనాయుడు గతంలోనే ఈ ఆచరణను జీవితంలో భాగం చేసుకున్నారు. దీంతో ఈయన 'సైకిల్ ఎంపీ'గా ఇప్పుడు ట్రెండింగ్‌లో నిలిచారు. పార్లమెంట్ సమావేశాలకు రోజూ సైకిల్‌పైనే వెళ్లడం ద్వారా ఆయన అప్పుడే ఒక స్పష్టమైన సందేశాన్ని దేశానికి ఇచ్చారు. అధికార హోదా ఉన్నప్పటికీ ఆడంబరాలకు దూరంగా ఉంటూ, సాధారణ ప్రజల మాదిరిగానే ప్రయాణించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. మరోవైపు రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో సైకిల్ ప్రయాణమే ఉత్తమ ప్రత్యామ్నాయమని ఆయన ఆచరణతో చాటిచెప్పారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆయన ఫొటోలు, వీడియోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. 'ఇది పబ్లిసిటీ స్టంట్' అని విమర్శించిన వారికి కూడా ఏళ్లుగా నిరంతరం



అదే జీవనశైలిని కొనసాగిస్తూ తన పనితీరుతోనే సమాధానం ఇచ్చారంటూ పలువురు ప్రశంసిస్తున్నారు. 'మోదీ చెప్పకముందే ఇంధన పొదుపు మొదలుపెట్టిన నేత', 'నిజమైన ప్రజాప్రతినిధి', 'పర్యావరణ హిత రాజకీయ నాయకుడు' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. విజయనగరం నేల నుంచే నిరాడంబరతకు చిరునామాగా నిలిచిన కలిశెట్టి అప్పలనాయుడు, ఇప్పుడు దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. అధికారంలో ఉన్నా అహంకారం లేకుండా, ప్రజలకు ఆదర్శంగా నిలవొచ్చని ఆయన నిరూపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణపై చర్చలు మాటల్లోనే పరిమితమవుతున్న ఈ కాలంలో, సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లే ఎంపీగా కలిశెట్టి అప్పలనాయుడు చూపిస్తున్న నిబద్ధతకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. 'విజయనగరం గడ్డ అంటే ఇదే.. నిరాడంబరతకు అడ్డా' అంటూ తెలుగు రాష్ట్రాల నెటిజన్లు గర్వంగా పోస్టులు పెడుతున్నారు. 'ఇంధనం ఆదా చేయాలి అంటే ముందుగా అలవాట్లు మారాలి.. నాయకులే అభిప్రాయపడుతున్నారు.

# కాకినాడ ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి



**అమరావతి:** కాకినాడ రూరల్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

# పీఎం, సీఎం ఆదేశాలతో ఇంధన పొదుపుపై ప్రత్యేక ఫోకస్: మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మే 16:** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు మీద ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఖర్చులు తగ్గించుకోవాలని, పగటిపూట మన ఇంటిపైనే సౌరశక్తి ద్వారా విద్యుత్‌ను తయారుచేసుకుని వినియోగించుకోవాలని సీఎం చెప్పారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 6 లక్షల కనెక్షన్లు, ఒక్కో ఇంటిపైన 2 కిలోవాట్లు ఉచితంగా పేదలకు ఇవ్వాలని చాలా పెద్ద ఎత్తున సూర్యఘర్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రధాని దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లు పెడితే.. ఒక్క ఏపీలోనే 20 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని చెప్పారు. ఇంధన పొదుపు అనేది చాలా ముఖ్యమైన అంశంగా ముఖ్యమంత్రి ముందుకువెళ్తున్నారని మంత్రి అన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ లాంటి శిలాజ ఇంధనాలను భారతదేశం నిత్యం బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఉందని మంత్రి తెలిపారు. సౌరశక్తి, గాలి ద్వారా ఇలా ప్రత్యమ్నాయ పద్ధతుల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సీఎం చెప్పారన్నారు. ప్రతి ఇంటిపై 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు రూ.78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. అదనంగా ఇంకో రూ.20 వేలు కలిపి ఇవ్వాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్లకు మొత్తం రూ.1.25 లక్షల సబ్సిడీని ప్రభుత్వమే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి.. ప్రజలపై భారం పడకుండా ఉండేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ బిల్లులు పెంచకుండా ఎటువంటి ఖర్చులు ఉన్నా ప్రభుత్వమే భరించిందని చెప్పుకొచ్చారు. గతంలో ఉన్న 5 వేల కోట్ల భారాన్ని ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరించేలా సీఎం చొరవ చూపారన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి, ప్రజలపై భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. అందులో భాగంగానే తమ ప్రొటోకాల్ వాహనాలను తగ్గిస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సూచనలను అందరం ఆచరించాలని మంత్రి సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ సుంకమంటూ ప్రజలపై విపరీతంగా భారం వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మొదటగా 13 పైసలు తగ్గించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారం పడకుండా తెలిపారు.


# ప్రతి నెలా మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర' తప్పనిసరి: మంత్రి కొల్లురవీంద్ర

**కృష్ణా జిల్లా, మే 16:** ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈరోజు (శనివారం) మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ అవసరం: కొనకళ్ల నారాయణ

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ. 1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.

రాష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు




నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు.

# పొదుపు చర్యలు.. బ్యాటరీ సైకిల్‌పై కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, మే 16:** ఇంధన పొదుపు చర్యలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పక్కాగా అమలు చేస్తున్నారు. ఈరోజు(శనివారం) తన కార్యా లయానికి బ్యాటరీ సైకిల్‌పై వచ్చారు. జిల్లా పర్యటనకు ఒకే బ్యాటరీ కారులో సిబ్బందితో కలిసి వెళ్లేందుకు కలెక్టర్ సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీశా మాట్లాడుతూ... ఇంధన పొదుపు చర్యల్లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. బ్యాటరీ బైక్ లే కాదు.. బ్యాటరీ సైకిళ్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మధ్య తరగతి ప్రజలకు ధరలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ-బైక్‌లో వెళ్లినట్టే.. ప్రాపర్‌గా స్పీడ్‌గా వెళ్లొచ్చని అన్నారు. దాదాపు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలో మీటర్ల రేంజ్ ఉందని వెల్లడిం చారు. పెట్రోల్, డీజిల్ వాహనాల వల్ల ఖర్చు, కాలుష్యం పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ బైక్‌లో, ఎలక్ట్రానిక్ సైకిల్‌నే



ప్రభుత్వ యంత్రాంగం వినియోగించాలని సూచించారు. '?ప్రజలకు కూడా నా విన్నపం ఏంటంటే... చాలా మంచి పర్యావరణ హితకరమైన ఆల్టర్నేటివ్స్ ఉన్నాయి. దయచేసి బ్యాటరీ వాహనాలు వాడటం అలవాటు చేసుకోండి. పర్యావరణం కాపాడడంతో పాటు మీ డబ్బులు కూడా ఆదా అవుతాయి. ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరాన్ని ఈ విషయంలో ముందంజలో నిలపాలని అందరినీ కోరుకుంటున్నా' అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందరూ కూడా కాన్వాయ్ వాహనాల తెలిపారు.

# స్వచ్ఛమైన పెనుకొండ కోసం ప్రజల సహకారం అవసరం: మంత్రి సవిత



**శ్రీ సత్యసాయి జిల్లా, మే 16:** ఇంధన పొదుపులో భాగంగా మంత్రి సవిత.. తన ఇంటి నుంచి నడుచుకుంటూ వెళ్లి స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. పెనుకొండ పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వీధిని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం సవిత మాట్లాడుతూ.. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమని తెలిపారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని ప్రజలకు మంత్రి సూచించారు. షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన పెనుకొండ కోసం ప్రజల సహకారం తెలిపారు.

# డప్పు కళాకారుల ప్రదర్శన.. సరికొత్త చరిత్రకు నాంది: పీవీఎన్ మాధవ్

**విజయవాడ, మే 16:** దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు పేరుతో బీజేపీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రేపు(మే 17) సాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని.. ఆ



తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభ మవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోంద న్నారు. భారత రాజ్యాంగం ద్వారా అందరకీ సమాన ప్రాధాన్యం ఇచ్చిన అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని మాధవ్ చెప్పారు. విజయవాడలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేశారని అందరూ అనుకుంటారని.. అది నిజం కాదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం రూ.430 కోట్లు కేటాయించి నిర్మాణం చేసిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేలా రేపు(ఆదివారం) డప్పు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. 'చదవండి.. సమీకరించండి.. పోరాడండి అని అంబేద్కర్ చెప్పారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు' అని గుర్తుచేశారు. రేపు పెద్ద ఎత్తున జరిగే ఈ ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్, కూటమి నాయకులు పాల్గొంటారని మాధవ్ తెలిపారు. డప్పు కళాకారులకు చేయూతనివ్వాలని.. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని కులాల వారికి ఆలయాల్లో సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయ వ్యవస్థలో అన్నివర్గాల వారి పాత్ర ఉంటుందని తెలిపారు. డప్పు కళాకారులు ప్రతి ఉత్సవంలో చేస్తారన్నారు.

# సీఎం విజయ్, మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన..



చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్. ఆనంద్, ఆదావ్ అర్జున్, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి. వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె. ప్రభు, ఎస్. కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు. ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపా రుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్. ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదావ్ అర్జు న్‌కు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి. అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ. సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి. వెంకట రమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖల మంత్రిగా ఆర్. నిర్మల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, అప్పగించారు.

# సిద్ధూతో ఉంటారా? డీకే వెంట వెళ్తారా? కర్ణాటక కాంగ్రెస్‌లో సంకటం

కర్ణాటక: కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఏడాది నుంచి తీవ్ర చర్చ జరుగుతోంది. గత నవంబరుతో సిద్దరామయ్య సీఎం అయి రెండున్నరేళ్లు పూర్తికావడంతో డీకేకు పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జోరుగా సాగింది. కానీ, పశ్చిమ బెం గాల్, తమిళనాడు, కేరళ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో ఆ అంశాన్ని తాత్కాలికంగా కాంగ్రెస్ పార్టీ పక్కనబెట్టింది. కేరళలో ప్రజాతీర్పునకు అనుగుణంగా సీఎంను ఎంపిక చేయడంతో కర్ణాటక అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. దీంతో కన్నడ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. కేరళంలో అంతర్గత ఒత్తిళ్ల నడుమ కొత్త ముఖ్యమంత్రిని ఎంపిక చేసిన కాంగ్రెస్‌కు పొరుగున ఉన్న కర్ణాటకలోని నాయకత్వ మార్పు మళ్లీ తలనొప్పిగా మారింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్ని కలపై పార్టీ దృష్టి సారించడంతో తాత్కాలికంగా పక్కనబెట్టిన కర్ణాటక కాంగ్రెస్‌లోని నాయకత్వ పోరు, మరోసారి అంతర్గత చర్చల్లోకి వచ్చే అవ కాశం ఉంది. గతేడాది నవంబరులో నాయకత్వ మార్పుపై తీవ్రమైన ఊహాగానాలు రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితికి కారణమయ్యాయి. ఆ సమయంలో, కాంగ్రెస్ హైకమాండ్ ఒక ఖచ్చి తమైన



పరిష్కారానికి రాకుండానే సంక్షోభాన్ని తాత్కాలికంగా నివారించగలిగింది. ఇప్పుడు, కేరళ చిక్కుముడి పరిష్కారం కావడంతో పార్టీ దృష్టి మళ్లీ కర్ణాటక వైపు మళ్లింది. అక్కడ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య రాజకీయ పోరు మరోసారి తీవ్రమయ్యేలా కనిపిస్తోంది. సిద్దరామయ్య క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీ కోసం ఒత్తిడి చేస్తుండగా, శివకుమార్ మాత్రం ముఖ్యమంత్రి కావాలనే తన ఆశలను కొనసాగిస్తున్నారు. ఈ దశలో క్యాబినెట్ విస్తరణ జరిగితే, నాయకత్వ మార్పుపై శివకుమార్ ఆశలను బలహీనపరిచే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో నమ్మకం బలపడుతోంది. ముఖ్యంగా, సిద్దరామయ్య పరిపాలన, శాసనసభ పక్షంపై తన పట్టును మరింత బలపరుచుకుంటే ఈ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. అదే సమయంలో, సిద్దరామయ్య వర్గం వేచి చూసే ధోరణిని అవలంబిస్తుండగా, శివకుమార్ వర్గం మాత్రం గతంలో కుదిరినట్లు చెబుతున్న అధికార భాగస్వామ్య అవగాహన గురించి కాంగ్రెస్ నాయకత్వానికి గుర్తుచేస్తోంది. మంత్రివర్గ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ జరిగితే మంత్రి పదవులను ఆశిస్తున్న పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లాబీయింగ్ చేయడం కూడా పార్టీ నాయకత్వంపై మరింత ఒత్తిడిని పెంచుతోంది. రాబోయే కొద్ది రోజుల్లో, ప్రభుత్వ స్థిరత్వం, పాలన సజావుగా సాగుతుందా? అనేది నిర్ధారించుకోడానికి కాంగ్రెస్ హైకమాండ్ కర్ణాటకలోని రాజకీయ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించే అవకాశం ఉంది. కేపీసీసీ కార్యాలయం బయట, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శివకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వెలిసిన పోస్టర్లు కొత్త ఊహాగానాలకు ఆజ్యం పోస్తున్నాయి. కొన్ని పోస్టర్లలో ఆయనను 'కర్ణాటక తదుపరి ముఖ్యమంత్రి'గా పేర్కొనడమే అందుకు కారణం. మైసూరులో, శివకుమార్ మద్దతు దారులు ఆయనను తదుపరి ముఖ్యమంత్రిగా చిత్రీకరిస్తూ కూడా కోశారు.

# ముమ్మాటికీ ముస్లింల తప్పిదమే.. భోజ్‌శాల తీర్పుపై అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా భోజ్‌శాల వివాదంపై హైకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇది హిందూ ఆలయమేనని, ఇందుకు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపింది. సంస్కృత విద్యా బోధన కేంద్రమైన ఇక్కడ సరస్వతీ దేవి ఆలయం ఉన్నట్టు ఏఎస్ఐ సర్వేలో తేలిందని ధర్మాసనం తెలిపింది. అంతేకాదు, మసీదుకు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని ముస్లిం వర్గా లకు కోర్టు సూచించింది. దశాబ్దాలుగా ఈ అంశంపై వివాదం కొనసాగుతోంది. హిం దువులు ఆలయం అంటే.. అది మసీదని ము స్లింలు వాదిస్తున్నారు. భోజ్‌శాల -కమల్ మౌలా మసీదు వివాదంపై మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. సుప్రీంకోర్టులో ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం, ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలు కుమ్మక్కయ్యాయని ఆయన ఆరోపించారు. వివాదాస్పద ప్రాంగణాన్ని సరస్వతి దేవాలయంగా ప్రకటించిన మధ్యప్రదేశ్



హైకోర్టు ఉత్తర్వులు బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు తీర్పును పోలి ఉందని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అయితే, ఈ తీర్పు తమకు వ్యతిరేకంగా రావడానికి ముస్లింలు చేసిన తప్పిదమే కారణమని ఆయన వ్యాఖ్యానించారు. మసీదులో వసంత పంచమి రోజున, ప్రతి మంగళవారం పూజల నిర్వహించేకునేందుకు 1995లో ముస్లింలు ఒప్పందం కుదుర్చుకోవడమే పెద్ద తప్పిదమని ఒవైసీ పేర్కొన్నారు. దీనిని తప్పుడు తీర్పుగా అభివర్ణించిన ఒవైసీ.. కోర్టు అనేక ప్రాథమిక వాస్తవాలను విస్మరించిందని ఆరోపించారు. బాబ్రీ మసీదు మాదిరిగానే ఈ కేసు తీర్పు కూడా 'ఆస్థా' (నమ్మకం) ఆధారంగానే ఇచ్చారని పేర్కొన్నారు. బాబ్రీ మసీదు కేసులో ముస్లింలకు అధికారం లేదని కోర్టు చెప్పిందని, కానీ ఈ కేసులో శుక్రవారం వరకు ఆ వర్గం వారి స్వాధీనంలోనే ఉందని ఆయన అన్నారు. భోజ్‌శాల వివాదం కేసులో ముస్లింలు 700 ఏళ్లుగా నమాజ్ చేస్తున్నారని హైదరాబాద్ ఎంపీ అన్నారు. "ఈ విషయం నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇది అంకితభావంతో కూడిన వక్ఫ్. పూర్వపు ధార్ సంస్థానం దీనిని ముస్లింలకు ఇచ్చింది.. వారు అప్పటినుంచి నమాజ్ చేస్తున్నారు" అని ఆయన తెలిపారు. బాబ్రీ మసీదు-రామ మందిర వివాదం కేసులో సుప్రీంకోర్టు తీర్పు నమ్మకం ఆధారంగా ఇచ్చారని, ఇది ఇలాంటి అనేక వివాదాలకు దారి తీస్తుందని తాను చెప్పిన విషయాన్ని ఒవైసీ గుర్తుచేసుకున్నారు. రెండు కేసులలో తీర్పు ఒకటేనని ఆయన పేర్కొన్నారు. "కోర్టు 1935 ధార్ స్టేట్ గెజిట్‌ను, 1985 వక్ఫ్ రిజిస్ట్రేషన్‌ను, అలాగే ప్రార్థనా స్థలాల చట్టాన్ని విస్మరించినందున దీనిని మేము తప్పుడు తీర్పుగా భావిస్తున్నాం" అని ఏఐఎంఐఎం అధినేత అన్నారు. సుప్రీంకోర్టు ఈ వాస్తవాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని న్యాయం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ తీర్పు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా లేదు. బాబ్రీ మసీదు కేసులో కూడా, కోర్టు తీర్పు ఒక ఉంటూ, మరో మత చేసింది.

# నీట్ పేపర్ లీక్ వివాదంతో విద్యార్థి బలి.. 650 మార్కులు వస్తాయన్నాడంటూ తండ్రి కన్నీరు

ఢిల్లీ, మే 16: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పేపర్ లీక్ వివాదం, ఆపై పరీక్ష రద్దు నిర్ణయంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ముఖ్యంగా రాజస్థాన్‌కు చెందిన ప్రదీప్ మేఘ్వాల్ అనే విద్యార్థి.. తనకు 650కి పైగా మార్కులు వస్తాయని, ఈసారి డాక్టర్ సీటు ఖాయమని నమ్మకంతో ఉన్న వేళ.. పరీక్ష రద్దనే వార్త అతడిని మానసిక వేదనకు గురి చేసింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి.. సోదరి స్కార్ఫ్‌తో ఫ్యానుకు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఆ పూర్తి వివరాలు మీకో సం. వైద్య విద్యను అభ్యసించాలనుకునే లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు తీవ్ర ఆందోళనలను నింపి ంది. పరీక్షా విధానంలో జరిగిన అక్రమాలు, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పరీక్షను రద్దు చేయ డంతో.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. అచ్చంగా ఇలాగే ఆగమైన ఓ రాజస్థాన్ విద్యార్థి.. ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూనే అతడి తండ్రి



కన్నీటిపర్యంతం అయ్యాడు. తన కుమారుడికి ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని చెప్పాడని, కచ్చితంగా ప్రభుత్వ కళాశాలలోనే సీటు కూడా వస్తుం దన్నాడని వివరించాడు. ఆ పూర్తి వివరాలు మీకోసం. రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లా గూఢా గౌడ్జీ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల ప్రదీప్ మేఘ్వాల్ అనే విద్యార్థి.. గత మూడేళ్లుగా సీకర్‌లోని ఒక ప్రైవేట్ కోచింగ్ ఇన్స్టిట్యూట్‌లో నీట్ పరీక్ష కోసం శిక్షణ పొందు తున్నాడు. మే 3వ తేదీన జరిగిన పరీక్షలో ప్రదీప్ చాలా బాగా రాశాడు. మొత్తం 720 మార్కులకు గానూ తనకు 650కి పైగా మార్కులు వస్తాయని.. ఈసారి కచ్చితంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు వస్తుందని ఎంతో నమ్మకంతో ఉన్నాడు. అయితే ఇటీవల పేపర్ లీక్ కారణంగా పరీక్ష రద్దు కావడంతో ప్రదీప్ తీవ్ర నిరాశలోకి వెళ్లిపోయాడు. భవిష్యత్తుపై ఏర్పడిన అనిశ్చితి అతడిని కుంగుబాటుకు గురిచేసింది. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవ రూ లేని సమయంలో సోదరి స్కార్ఫ్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని ఎస్‌కే ఆసుపత్రి మార్చురీకి తరలించారు. తన కొడుకు ఎంతో కష్ట పడ్డాడని.. పరీక్ష రద్దు వార్తే తన బిడ్డను బలి తీసుకుందని తండ్రి రాజేష్ కుమార్ మేఘ్వాల్ కన్నీరుమున్నీరయ్యారు. ఈసారి ప్రభుత్వ కాలేజీలో కచ్చితంగా సీటు వస్తుందనే నమ్మకంతో ఉన్న తన బిడ్డ.. జీవచ్ఛవంలా మారడాన్ని జీర్ణించు కోలేకపోతున్నాని చెప్పాడు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న బలవన్మరణాలు.. ఒక్క రాజస్థాన్‌లోనే కాకుండా లఖింపూర్ ఖేరికి చెందిన 21 ఏళ్ల రితిక్ మిశ్రా అనే విద్యార్థి కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. తన మూడో ప్రయత్నంలో మంచి మార్కులు వస్తాయని భావించినప్పటికీ.. పరీక్ష రద్దు కావడంతో పాల్పడ్డాడు.

# 'నేను ఎందుకు రావట్లేదంటే?': కేరళ సీఎం ప్రమాణ స్వీకారానికి దూరం కావడంపై శశి థరూర్ క్లారిటీ



కేరళ: కేరళలో కాంగ్రెస్ సరికొత్త రికార్డు సృష్టిస్తూ అధికారాన్ని చేజిక్కించుకున్న విషయం అం దరికీ తెలిసిందే. అయితే సోమవారమే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీడీ సతీశన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. కానీ ఈ వేడుకకు ఎంపీ శశిథరూర్ హాజరు కావడం లేదు. దీంతో ఈ అంశం దేశవ్యాప్తంగా అందరిలోనూ ఆసక్తిని కల్గించగా.. దీనిపై ఆయనే స్వయంగా స్పంది ంచారు. ఈ గైర్హాజరు వెనుక ఎలాంటి రాజ కీయ అసంతృప్తి లేదని, కేవలం ఆయన అంతర్జాతీయ విద్యా పర్యటన మాత్రమే కారణమని థరూర్ స్పష్టం చేశారు. కేరళ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీడీ సతీశన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయడానికి సర్వం సిద్ధమైంది. తిరువనంతపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు హాజరు అవుతున్నారు. అయితే ఈ మెగా ఈవెంట్‌లో స్థానిక లోక్‌సభ సభ్యుడు, కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ నాయకుడు శశి థరూర్ గైర్హాజరు కానుండటం ఇప్పుడు దేశవ్యాప్త రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ పరిణామం కాంగ్రెస్ అంతర్గత విభేదాల వల్లేనే అనే ఊహాగానాలు రాకముందే.. శశి థరూర్ దీనిపై స్వయంగా స్పందించారు. పూర్తి క్లారిటీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. తన గైర్హాజరుపై శశి థరూర్ శుక్రవారం రాత్రి సోషల్ మీడియా వేదికగా అత్యంత హుందాగా స్పందించారు. తాను ఈ చారిత్రాత్మక వేడుకకు ఎందుకు హాజరు కాలేకపోతున్నానో వివరిస్తూ ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అమెరికాలోని ప్రముఖ 'టఫ్ట్స్ యూనివర్సిటీ' కి చెందిన తన పూర్వ విద్యాసంస్థ 'ది ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ' గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొని, ప్రసంగం చేయడానికి తాను బోస్టన్ వెళ్తున్నట్లు ఆయన ప్రకటించారు. దీనితో పాటు తాను చదువుకున్న బ్యాచ్‌కు సంబంధించిన 50వ వార్షికోత్సవ రీయూనియన్ వేడుకల్లో కూడా పాల్గొనాల్సి ఉందని థరూర్ పేర్కొన్నారు. "అమెరికాలో నా గతాన్ని నెమరవేసుకుంటూ సంబరాలు చేసుకునే తరుణం ఇది.. అదే సమయంలో కేరళలో రాబోయే సరికొత్త భవిష్యత్తు కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అంటూ థరూర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కేరళ కాంగ్రెస్‌లో మారుతున్న సమీకరణాలు.. ప్రమాణ స్వీకార వేడుకకు థరూర్ భౌతికంగా దూరంగా ఉన్నప్పటికీ.. కేరళ రాజకీయాల్లో, కాంగ్రెస్ అధిష్టానం వద్ద ఆయనకు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని స్పష్టం అవుతోంది. గతంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలోని కొందరు స్థానిక నాయకులతో థరూర్‌కు ఉన్న కొన్ని విబేధాలు, ఇబ్బందికర పూర్తిగా సమసిపోయాయి.


# "నేను ఇస్లాంను నిర్మూలించమంటే ఒప్పుకుంటారా?": సనాతన ధర్మంపై వ్యాఖ్యలకు ఖుష్బూ ఫైర్



తమిళనాడు: తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే పొలిటికల్ హీట్ పీక్స్‌కు చేర ుకుంది. సనాతన ధర్మాన్ని నిర్మూలిం చాలంటూ అధికార డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్, కొత్త కూటమి పార్టీ టీవీకే ఎమ్మెల్యే వీఎస్ ముస్తఫా కామెంట్లు చేయగా.. వీటిపై బీజేపీ ఫైర్ బ్రాండ్ ఖుష్బూ స్పందించారు. తాను ఇస్లాంలోని లోపాలను నిర్మూలించమంటే ఇతరులు ఒప్పు కుంటారా అంటూ ఆమె ప్రశ్నించారు. అం తటితో ఆగకుండా.. ఉదయనిధి స్టాలిన్ తన కుటుంబంలోని వాళ్లకు కూడా ఆంక్షలు విధిం చాలని అన్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. తమిళనాడు రాజకీయ వేదికపై సనాతన ధర్మం అంశం మరోసారి తీవ్ర అగ్గిరాజేస్తోంది. డీఎంకే నేత ఉదయనిధి స్టాలి న్, ఇటీవల కొత్తగా ఎన్నికైన తమిళగ వెట్రి కళగమ్ (టీవీకే) పార్టీ ఎమ్మెల్యే వీఎస్ ముస్తఫా సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు, నటి ఖుష్బూ సుందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సోషల్ మీడియా వేదికగా నిప్పులు చెరిగిన ఆమె.. మైనారిటీ బుజ్జగింపు రాజకీయాల కోసమే మెజారిటీ హిందువుల నమ్మకాలను కించప రుస్తున్నారని మండిపడ్డారు. ఖుష్బూ సుందర్ ఈ వివాదంపై స్పందిస్తూ సరికొత్త చర్చకు తెరలేపారు. "ఇతర మతాల లాగే సనాతన ధర్మం అనేది కూడా ఒక పవిత్రమైన జీవన విధానం. పుట్టుకతో ఒక ముస్లిం అయిన నేను.. ఇస్లాం మతంలో లేదా క్రైస్తవ మతంలో ఉన్న కొన్ని ఆచారాలు అసంబద్ధంగా ఉన్నాయని, వాటిని పూర్తిగా నిర్మూలించాలని డిమాండ్ చేస్తే ఈ నేతలు అంగీకరిస్తారా? క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా ఎవరైనా ఒక్క మాట మాట్లాడితే తమిళనాడు ముఖ్యమంత్రి ఊరుకుంటారా? కేవలం హిందూ మతాన్ని టార్గెట్ చేయడం ఫ్యాషన్‌గా మారింది" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఉదయనిధి స్టాలిన్ కుటుంబంపై సంచలన వ్యాఖ్యలుసనాతన ధర్మంపై నిరంతరం విషం కక్కే ఉదయనిధి స్టాలిన్ వైఖరిని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. "ఉదయనిధికి హిందూమతం అంటే అంతగా అలర్జీ ఉంటే.. మొదట ఆయన తన ఇంట్లోని మహిళలను నియంత్రించాలి. ఆయన తల్లి, అత్తలు, ఆయన మాజీ మంత్రివర్గంలోని మహిళా సహచరులు నుదుటన పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకుని, నిత్యం హిందూ దేవాలయాలను సందర్శిస్తూ ఉంటారు. వారిని గుడులకు వెళ్లొద్దని, తాము హిందువులం కాదని ప్రకటించుకోమని చెప్పే ధైర్యం ఉదయనిధికి ఉందా?" అని ఖుష్బూ నిలదీశారు. అలాగే విపక్ష నేతలకు మైనారిటీ వర్గాల తప్పులను వేలెత్తి అని ప్రశ్నించారు.

# 'ఢిల్లీలో ఇకపై కేవలం ఎలక్ట్రిక్ ఆటోలే': కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు పర్యావరణ కమిటీ సంచలన నిర్ణయం


ఢిల్లీ, మే 16: రోడ్లపై పొగలు కక్కుతూ తిరిగే వాహనాలకు చెక్ పెట్టేందుకు ఢిల్లీ కాలుష్య నియంత్రణ మండలి సరికొత్త డిజిటల్ వ్యూహాన్ని సిద్ధం చేసింది. 'పొల్యూషన్ సర్టిఫికేట్' లేకుంటే పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వడం నిలిపి వేయడమే కాకుండా నంబర్ ప్లేట్ గుర్తింపు కెమెరాల ద్వారా నిఘాను పెంచనున్నారు. దీనికి తోడు రాబోయే కొద్ది సంవత్సరాల్లో పెట్రోల్, డీజిల్ ఆటోల స్థానంలో కేవలం ఎలక్ట్రిక్ ఆటోలను మాత్రమే అనుమతించేలా ఒక చారిత్రాత్మక కాల పరిమితిని కూడా విధించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకరంగా మారుతున్న వాయు కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు 'కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్' (సీఏక్యూఎమ్) రెండు సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఎన్సీఆర్ పరిధిలో పర్యావరణహిత రవాణా వ్యవస్థను ప్రోత్సహించడంలో భాగంగా ఇకపై కేవలం ఎలక్ట్రిక్ ఆటోలను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని స్పష్టం చేసింది. దీనితో



పాటు చెలామణిలో ఉన్న వాహనాల కాలుష్య నియంత్రణపై నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ దాని చుట్టుపక్కల జిల్లాల్లో పాత ఇంధన ఆటోల స్థానంలో పూర్తి స్థాయిలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రవేశ పెట్టేందుకు కమిషన్ ఒక స్పష్టమైన కాల పరిమితిని ప్రకటించింది. 2027 జనవరి 1వ తేదీ నుంచి మొదటి దశలో భాగంగా.. నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (ఎన్సీటీ) నిబంధన అమలులోకి వస్తుంది. దీని తర్వాత ఇక్కడ కేవలం ఇ ఆటోలకే రిజిస్ట్రేషన్ మాత్రమే చేస్తారు. రెండో దశ 2028 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుండగా.. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఎన్సీఆర్ జిల్లాలు అయిన గురుగ్రామ్, ఫరీదాబాద్, సోనిపట్, ఘాజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్ (నోయిడా) లలో ఈ నియమం వర్తిస్తుంది. ఇక 2029 జనవరి 1వ తేదీ మూడో దశలో భాగంగా.. ఎన్సీఆర్ పరిధిలోకి వచ్చే మిగిలిన అన్ని జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్, సీఎన్జీ ఆటోల కొత్త రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపి వేసి, 100 శాతం ఎలక్ట్రిక్ ఆటోలనే అనుమతిస్తారు. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే నో పెట్రోల్..! మరోవైపు చెల్లుబాటు అయ్యే 'పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్' (పీయూసీసీ) లేకుండా తిరిగే వాహనాల వల్ల జరిగే కాలుష్యాన్ని అడ్డుకోవడానికి కమిషన్ కఠిన నిర్ణయం తీసుకుంది. 2026 అక్టోబర్ 1వ తేదీ నుంచి ఎన్సీఆర్ పరిధిలోని ఏ బంకులోనూ పొల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాలకు పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్జీ పోయకూడదని ఆదేశించింది. 'ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్' (ఏఎన్పీఆర్) కెమెరా సిస్టమ్స్ వంటి అత్యాధునిక సాంకేతికత ద్వారా బంకులకు వచ్చే వాహనాల సర్టిఫికేట్లను తనిఖీ చేస్తారు.

# బొద్దింకల వ్యాఖ్యలపై వివరణ.. యువతను విమర్శించలేదన్న సీజేఐ

న్యూఢిల్లీ: ఎలాంటి ఉద్యోగాలు లభించని, ఏ వృత్తిని చేపట్టని కొందరు యువత బొద్దింకల్లా తయారవుతున్నారని, వ్యవస్థపై దాడి చేస్తున్నారంటూ తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. తన నోటి మాటలను ఒక వర్గం మీడియా వక్రీకరించిందని, దేశంలోని యువతను విమర్శించినట్టుగా తప్పుగా చిత్రీకరించిందని అన్నారు. తాను దేశ యువతను విమర్శించాననడం పూర్తిగా నిరాధారమని అన్నారు. 'ఏ మాత్రం హేతుబద్ధత లేని ఒక కేసు శుక్రవారంనాడు విచారణకు వచ్చినప్పుడు నేను వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఒక వర్గం మీడియా తప్పుగా ప్రచారం చేసింది. కొందరు బోగస్ డిగ్రీలతో లీగల్ వృత్తిలోకి వస్తున్న వారిని ఉద్దేశించి మాత్రమే నేను విమర్శించాను. అలాంటి వ్యక్తులు మీడియాలోకి, సామా జిక మాధ్యమాల్లోకి, ఇతర నోబెల్ ప్రొఫెషనల్‌లో చొరబడుతున్నారు. అలాంటి వారిని పరాన్నజీవులుగా అభివర్ణించారు. అంతే కానీ దేశంలోని యువతను విమర్శించినట్టు మీడియాలో కథనాలు రావడం పూర్తిగా నిరాధారం. ఆ వార్తలు నాకు బాధ కలిగించాయి' అని సీజేఐ సూర్యకాంత్ వివరణ ఇచ్చారు. దేశంలోని యువతను చూసి తాను గర్విస్తుంటానని, అభివృద్ధి చెందిన భారతదేశానికి యువత మూలస్తంభాలని సీజేఐ ప్రశంసిం చారు. సీనియర్ అడ్వకేట్ హోదా కోరుతూ ఒక న్యాయవాది వేసిన పిటిషన్ సీజేఐ సూర్యకాంత్, జస్టిస్



జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం ముందుకు శుక్రవారంనాడు విచారణకు వచ్చిన సందర్భంగా పిటిషనర్‌పై సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది పరాన్నజీవులు సమాజంలో ఉన్నారని, వారితో మీరు చేతులు కలుపుతారా అని ప్రస్నించారు. ఫేస్?బుక్‌లో పిటిషన్ వాడిన భాషను కూడా సీజేఐ ప్రస్తావించారు. ప్రపంచంలో అందరికీ సీనియర్ అడ్వకేట్ హోదా లభించినా, మీకు మాత్రం ఆ అర్హత దక్కదన్నారు. ఢిల్లీ హైకోర్టు మీకు ఆ హోదా ఇచ్చానా, వృత్తిపరమైన ప్రవర్తనచూసి తాము దానిని రద్దు చేస్తామన్నారు. చాలామంది న్యాయవాదుల డిగ్రీల ప్రామాణికతపై తమకు అనుమానాలవు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్టు చెప్పారు. దీంతో పిటిషనర్ క్షమాపణ చెప్పుకున్నారు. కేసు ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. అందుకు న్యాయస్థానం అనుమతించింది.

# సీజన్ మొత్తం బెంచ్‌కే పరిమితం.. ఐపీఎల్ మధ్యలోనే జట్టును వీడిన క్రికెటర్..!

ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు మరో షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర సీజన్ మధ్యలోనే జట్టును వీడి న్యూజిలాండ్ వెళ్లిపోయాడు. జూన్ 4 నుంచి ఇంగ్లాండ్‌తో ప్రారంభం కానున్న టెస్ట్ సిరీస్ కోసం 'రెడ్-బాల్' సన్నాహాలు ప్రారంభించేందుకే రచిన్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఐపీఎల్ 2026 వేలంలో రూ. 2 కోట్లకు కేకేఆర్ కొనుగోలు చేసినప్పటికీ.. రచిన్ ఈ సీజన్ మొత్తం బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. ఐపీఎల్ 2024లో విజేతగా నిలిచిన ఆ జట్టు.. ఆ తర్వాతి సీజన్‌కు ముందు జరిగిన మెగా వేలంలో ప్రభ కోల్పోయింది. ఈ సీజన్‌లోనూ ఆశించిన ఫలితాలు



అందుకోవట్లేదు. ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించింది. ఇది ఇలా ఉండగా.. సీజన్ మధ్యలోనే కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాడు రచిన్ రవీంద్ర జట్టును వీడా డు. కేకేఆర్‌ను వీడి స్వదేశం న్యూజిలాండ్ పయనమయ్యాడు. న్యూజిలాండ్ క్రికెట్ జట్టు మే 27న ఐర్లాండ్‌తో ఏకైక టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 4 నుంచి ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌లకు సన్నద్ధమయ్యేందుకు రచిన్ రవీంద్ర కేకేఆర్‌ను వీడాడు. రెడ్-బాల్ సన్నాహాలు ప్రారంభించేందుకు రవీంద్ర జట్టును వీడినట్లు కేకేఆర్ ధృవీకరించింది. "న్యూజిలాండ్ తరఫున టెస్ట్ సిరీస్‌లు ఆడేందుకు గానూ.. రెడ్-బాల్ సన్నాహాలు ప్రారంభించేందుకు రచిన్ రవీంద్ర స్వదేశానికి తిరిగి వెళ్లాడు" అని కేకేఆర్ ఓ ప్రకటనలో తెలిపింది.

రవీంద్ర బయలుదేరే ముందు రవీంద్ర తన సహచరులతో ఆలింగనాలు, కరచాలనాలు చేసుకుంటున్న వీడియోలు క్లిప్‌ను షేర్ చేసింది. అంతేకాకుండా "జాతీయ జట్టు బాధ్యతల కోసం సన్నద్ధమయ్యేందుకు రచిన్ స్వదేశానికి వెళుతున్నందున, నైట్స్ తరఫున శుభాకాంక్షలు" అని క్యాప్షన్ ఇచ్చింది.

కాగా గత సీజన్‌లో రచిన్ రవీంద్ర సీఎస్కే తరఫున ఆడాడు. ఐపీఎల్ 2026 వేలంలో రచిన్‌ను కేకేఆర్ అతని కనీస ధర రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. టీ20 ప్రపంచకప్ 2026లో సత్తాచాటినప్పటికీ అతడికి ఈ సీజన్‌లో కేకేఆర్ తరఫున ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. కేకేఆర్ మిడిల్ ఆర్డర్‌లో కామెరూన్ గ్రీన్‌ను ఆడిస్తోంది. ఓపెనర్‌గా ఫిన్ అలెన్ ఆడుతున్నాడు. దీంతో రవీంద్ర సీజన్ మొత్తం బెంచ్‌పైనే కూర్చున్నాడు. కేకేఆర్ తుది జట్టులో చోటు దక్కే అవకాశం లేకపోవడం, ప్లే ఆఫ్స్ చేరేందుకు అవకాశాలు సన్నగిల్లడంతో రచిన్.. స్వదేశానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది

# సీఎస్కేతో సహా 8 జట్లకూ ఇంకా అవకాశం, ఎలానో తెలుసా?



ఐపీఎల్ 2026 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగియడానికి వచ్చాయి. ప్రతీ జట్టు అత్యధికంగా ఇంకో రెండు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. రాజస్థాన్ ఒక్కటే మూడు మ్యాచ్‌లు ఆడ నుంది. ఇంత వరకు వచ్చినా ఇప్పటి వరకు ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫార్మ్ చేసుకోలేదు. ఇప్పటికీ 8 జట్లకు ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నా యి. టాప్‌లో ఉన్న ఆర్సీబీతో నుంచి ఎని మిదిలో ఉన్న ఢిల్లీ వరకూ ప్రతీ జట్టుకూ ప్లే ఆఫ్స్‌లో ఆడే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ సినారియో రసవత్తరంగా సాగుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగుస్తున్నా ఇప్పటి వరకు ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫార్మ్ చేసుకోలేదు. ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే 16 పాయింట్లు కచ్చితంగా రావాలి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు 16 పాయింట్లతో ఉన్నప్పటికీ ప్లే ఆఫ్స్ బెర్త్‌లు కన్ఫార్మ్ కాలేదు. దాంతో 8 జట్లకూ ఇప్పటికీ ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. ఈ సీజన్‌లో ఎనిమిది స్థానాల్లో ఉన్న జట్లు 11 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ 11 మ్యాచ్‌లు పూర్తయిన తర్వాతే ప్లే ఆఫ్స్‌లో ఆడే ఆ నాలుగు జట్లు ఏవి అనేది కన్ఫార్మ్ అవుతాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ప్లే ఆఫ్స్ కోసం పోటీపడుతున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్‌లక్నో సూపర్ జెయింట్స్ మీద ఓడిన చెన్నై సూపర్ కింగ్స్‌కి ఇప్పటికీ ఛాన్స్ ఉంది.

# కెప్టెన్‌గా ఫాతిమా సనా.. ఐదుగురికి తొలిసారి ప్రపంచకప్ ఛాన్స్..



పదో సీజన్ మహిళల పొట్టి వరల్డ్‌కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ముక్కోణపు సిరీస్‌ను, ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని ఫాతిమా సనా కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్లతో పాటు ప్రతిభావంతులైన జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు. అంతేకాదు రిజర్వ్ ప్లేయర్లుగా ఏకంగా ఆరుగురిని పాక్ బోర్డు తీసుకుంది. వన్డే ప్రపంచకప్‌లో పాక్‌ను నడిపించిన ఫాతిమా సనా పొట్టి కప్‌లోనూ కెప్టెన్‌గా ఎంపికైంది. సీనియర్లు మునీబా అలీ, అలియా రియాజ్, సదియా ఇక్బాల్, దయానా బైగ్, తస్మియా రుబబ్, తుబ హసన్‌లకు స్క్వాడ్‌లో చోటు దక్కింది. అండర్ -19 క్రికెట్‌లో అదరగొట్టిన ఇమన్ ఫాతిమా, నటా లియా పర్వేజ్, రమీన్ షమీమ్, సైరా జుబీన్‌లు మొదటిసారి ప్రపంచకప్ ఆడబోతున్నారు. ఈ పదిహేను మంది పోను.. ఆరుగురు రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు. పాకిస్థాన్ స్క్వాడ్ : ఫాతిమా సనా(కెప్టెన్), అలియా రియాజ్, అ యేషా జఫర్, దయానా బైగ్, ఎమన్ ఫాతిమా, గుల్ ఫెరోజా, ఇరామ్ జవేద్, మునీబా అలీ(వికెట్ కీపర్), నష్రా సంధు, నటాలియా పర్వేజ్, రమీన్ షమీమ్, సడియా ఇక్బాల్, సైరా జబీన్, తస్మియా రుబబ, తుబ హసన్.

రిజర్వ్ ప్లేయర్లు -- అంబర్ కైనత్, మొమినా రియాసత్, సదాఫ్ షమాస్, సిద్రా అమిన్, సైయ ందా అరూబ్, ఉమే హనీ. జూన్ 12 నుంచి ఇం గ్లండ్ వేదికగా టీ20 వరల్డ్‌కప్ మొదల వ్వనుంది. అంతకంటే ముందు ఐర్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్ ముక్కోణపు సిరీస్‌లో తలపడనున్నాయి.

# గుజరాత్‌కి గోల్డెన్ ఛాన్స్.. గెలిస్తే ప్లే ఆఫ్స్‌లోకి ఫస్ట్ టీమ్, ట్విస్ట్ ఇచ్చేందుకు కేకేఆర్ రెడీ

ఐపీఎల్‌లో ఈ రోజు కోల్‌కతా నైట్ రైడర్స్ - గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడుతున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ జట్టు ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే నేరుగా ప్లే ఆఫ్స్‌కి వెళ్లనుంది. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్‌కి చేరుకోలేదు. గుజరాత్ టైటాన్స్ గెలిస్తే ప్లే ఆఫ్స్‌కి వెళ్లే తొలి జట్టుగా నిలవనుంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఐపీఎల్ 202 6లో భాగంగా 60వ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ - గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడు తున్నాయి. ఈ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుంది. రాత్రి 7:30 గంటలకు ప్రారం భమయ్యే ఈ మ్యాచ్ లైవ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.

ఈ మ్యాచ్ ఈ సీజన్‌లోనే ఆసక్తిరేపే మ్యాచ్ కానుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు విజయం సాధిస్తే, ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టే తొలి జట్టుగా కానుంది. ఇప్పటి



వరకు వరుసగా ఐదు మ్యాచ్‌లలో గెలిచిన గుజరాత్ టైటాన్స్ వరుసగా ఆరో మ్యాచ్‌లోనూ విజయం సాధించి ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలని గిల్ సేన చూస్తుంటే.. ఎలాగైనా ఈ మ్యాచ్‌లో విజయం సాధించి, గుజరాత్ ప్లే ఆఫ్స్ అవకా శాలను తగ్గించాలని కోల్‌కతా చూస్తోంది .ఐపీఎల్ చరిత్రలో కోల్‌కతా నైట్ రైడర్స్ - గుజరాత్ టైటాన్స్ జట్లు ఆరు మ్యాచ్‌లలో తలపడ్డాయి. అందులో గుజరాత్ టైటాన్స్ ఐదు మ్యాచ్‌లలో విజయం సాధించగా, కోల్‌కతా నైట్ రైడర్స్ ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. చివరగా జరిగిన మూడు మ్యాచ్‌లలో ఒక్కటి కూడా కేకేఆర్ గెలవలేదు. ఈ ఏడాది ఇరు జట్ల మధ్య జరిగిన ఒక మ్యాచ్‌లో కూడా గుజరాత్ టైటాన్సే విజయం సాధించడం విశేషం. ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ రెండో స్థానంలో ఉంది. 12 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ ఎనిమిది గెలవగా, నాలుగు ఓడింది. మొత్తం 16 పాయింట్లతో ०0.551 నెట్ రన్‌రేట్‌తో ప్లే ఆఫ్స్‌కి అతి దగ్గరగా ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ 11 మ్యాచ్‌లు ఆడి కేవలం 4 మాత్రమే గెలిచింది. మొత్తం 9 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.

కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అంచనాఅజింక్య రహానే (కెప్టెన్), ఫిన్ అలెన్, అంగ్‌క్రిష్ రఘువంశీ, కామెరూన్ గ్రీన్, రింకూ సింగ్, రోవ్‌మన్ పావెల్, మనీష్ పాండే, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగీ, వరుణ్ చక్రవర్తి / సౌరభ్ దూబే.

గుజరాత్ టైటాన్స్ జట్టు అంచనాసాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్, నిశాంత్ సింధూ, వాషింగ్టన్ సుందర్, జేసన్ హోల్డర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబడా, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# 3 వికెట్లు పడినా తాను బ్యాటింగ్‌కి ఎందుకు రాలేదో చెప్పి, హృదయాలు గెలుచుకున్న రిషభ్ పంత్



లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌కి దిగలేదు. మూడు వికెట్లు పడిన తర్వాత కూడా పంత్ క్రీజులోకి రాలేదు. బ్యాటింగ్‌కి ఎందుకు రాలేదో ప్రజంటేషన్ సమయంలో రిషభ్ పంత్ వివరించాడు. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు ఎక్కువ అవకాశాలు రాని వారితో బ్యాటింగ్ చేయించాలని నిర్ణయిం చుకున్నానని, అందుకే తాను బ్యాటింగ్‌కి రాలేదని రిషభ్ పంత్ చెప్పి అభిమానుల హృదయాలు గెలుచుకున్నాడు.

ఐపీఎల్ 2026లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కి దిగలేదు. సాధా రణంగా ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కి వచ్చే పంత్.. నికోలస్ పూరన్ కోసం ఆ స్థానాన్ని త్యాగం చేశాడు. ఆ తర్వాత సెకండ్ డౌన్, మిడిలా ర్డర్‌లో బ్యాటింగ్‌కి రావడం మొదలుపెట్టాడు. అయితే, సీఎస్కేతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ అవకాశం వచ్చినా ఆడలేదు. తాను ఎందుకు బ్యాటింగ్‌కి రాలేదో చెప్పి అభిమానుల హృదయాలు గెలుచు కున్నాడు. సీఎస్కేపై విజయం చాలా మంచి ఫీలింగ్ ఇచ్చిందని రిషభ్ పంత్ అన్నాడు. హోం గ్రౌండ్‌లో ఇలాంటి విజయంతో సక్సెస్ ఫార్ములాకు దగ్గరయ్యామని చెప్పాడు. హోం కండిషన్స్‌లో నలుగురు ఫాస్ట్ బౌలర్లతో ఆడటం గెలుపునకు కీలక కారణమైందన్నాడు. ఈ సీజన్‌లో తాము ఇంకా మ్యాచ్‌లు ఆడాల్సి ఉందని, మంచి ఎండింగ్ అందిస్తామన్న నమ్మకం వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసుకుని ఆకట్టుకున్న ఆకాశ్ సింగ్ గురించి కూడా పంత్ మాట్లాడాడు. ఆకాశ్ సింగ్ సీజన్ మొత్తం చాలా కష్టపడ్డాడని, కొన్నిసార్లు ప్రతి ఆటగాడికి అవకాశం ఇవ్వడం కష్టంగా ఉంటుందని.. కానీ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నాడు. ఆకాశ్ సింగ్ కోచ్‌లు చెప్పిన ప్లాన్‌ను ఫాలో అయ్యేవాడని, అదే ఈ రోజు సక్సెస్ మంత్రా అంటూ చెప్పుకొచ్చాడు. కోచ్‌లు ఏదైతే ప్లాన్ చెప్పారో అదే ప్లాన్‌తో బౌలింగ్ చేయడం చూసి చాలా సంతోషంగా అనిపించింది అన్నాడు.

తాను బ్యాటింగ్ ఎందుకు చేయలేదో చెబుతూ "నేను ఎందుకు బ్యాటింగ్ చేయలేదంటే.. నేను బ్యాటింగ్‌కి రెడీగానే ఉన్నాను. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో ఒక ఆలోచన వచ్చింది. ఇప్పటి వరకు ఎక్కువ అవకాశాలు రాని ఆటగాళ్లకు అవకాశం ఇస్తే ఎలా ఉంటుందో అనిపించింది. మళ్లీ మళ్లీ ఆలోచించాను.

# వరుసగా 8 సిక్సర్లు.. 16 బంతుల్లో 63.. పాపం అన్షుల్ కాంబోజ్‌ను అలా కొట్టేశారేంటీ!

ఐపీఎల్ 2026లో భాగంగా ఇకానా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో అన్షుల్ కాంబోజ్ చెత్త బౌలింగ్ ప్రదర్శన చేశాడు. మూడు ఓవర్లు కూడా పూర్తిగా వేయకుండా 63 పరుగులు సమర్పించుకున్నాడు. 2.4 ఓవర్లలో 23.6 ఎకానమీతో ఎలాంటి వికెట్లు తీసుకోకుండా చెత్త బౌలింగ్ చేశాడు. అన్షుల్ కాంబోజ్ తన రెండో ఓవర్‌లో మొదటి నాలుగు బంతుల్లో నాలుగు సిక్సర్లు సమర్పించుకోగా.. మూడో ఓవర్‌లో కూడా నాలుగు బంతుల్లో నాలుగు సిక్సర్లు ఇచ్చి మ్యాచ్‌ని ఫినిష్ చేశాడు.

లక్నో సూపర్ జెయింట్స్‌పై చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లు తేలిపోయారు. పవర్ ప్లేలోనే మ్యాచ్‌పై ఆశలు గల్లంతయ్యాయి. ముఖ్యంగా అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో అయితే చెప్పాల్సిన అవసరం లేదు. ఏ బాల్ ఫోర్ పోతుందో, ఏ బాల్ సిక్సర్ వెళ్తుందో కూడా అర్థం కాలేదు. తొలి ఓవర్‌లో 11 పరుగులు మాత్రమే ఇచ్చిన కాంబోజ్.. ఆ తర్వాత వరుస సిక్సర్లు సమర్పించుకుని సీఎస్కే ఓటమికి ప్రధాన కారణమయ్యాడు.

ఇకానా పిచ్ బ్యాటింగ్‌కి అంత అనుకూలి చలేదు. తొలుత బౌలింగ్ చేసిన లక్నో సీఎస్కేను ఇరకాటంలో పెట్టింది. ఆఖరి




ఓవర్‌లో దూబే సిక్సర్ల వర్షం కురిపించడంతో 187 పరుగులైన చేసిందిగానీ, లేకపోతే 160లోపే ఆగిపోయేది. లక్నోకి కూడా ఇదే పరిస్థితి అని సీఎస్కే ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ, మిచెల్ మార్ష్ మాస్ అవతారానికి ఫ్యూజులు ఎగిరిపోయాయి. సిక్సర్లు, ఫోర్లతో పవర్ ప్లేలోనే మ్యాచ్‌ని డిసైడ్ చేసేశాడు. సీఎస్కే చెత్త బౌలింగ్‌తో కేవలం 17 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసిపోయింది.

అన్షుల్ కాంబోజ్ వేసిన ఐదో ఓవర్, 17వ ఓవర్‌లో లక్నో బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపించారు. ఐదో ఓవర్ తొలి నాలుగు బంతుల్లో వరుసగా నాలుగు సిక్సర్లు బాదగా, 17వ ఓవర్‌లో కూడా మొదటి నాలుగు బంతుల్లో నాలుగు సిక్సర్లు బాది మ్యాచ్‌ని ముగించారు. 187 పరుగుల టార్గెట్‌లో అన్షుల్ కాంబోజ్ ఒక్కడే 63 పరుగులు సమర్పించుకున్నాడు. అది కూడా కేవలం 16 బంతుల్లోనే, అంటే మూడు ఓవర్లు కూడా పూర్తిగా బౌలింగ్ చేయకుండానే అన్ని పరుగులు ఇచ్చేశాడు.

మూడో ఓవర్‌లో బౌలింగ్‌కి వచ్చిన కాంబో తొలి మూడు బంతుల్లో రెండు బౌండరీలు, ఒక ట్రీడీతో 11 పరుగులు ఇవ్వగా.. ఆ తర్వాత మూడు బంతులు డాట్స్ చేశాడు. ఐదో ఓవర్‌లో మిచెల్ మార్ష్ మొదటి నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. ఆఖరి బంతికి ఫోర్ లభించింది. దాంతో ఆ ఒక్క ఓవర్‌లోనే 28 పరుగులు వచ్చాయి. మ్యాచ్ చివరి దశకు రావడం 24 బంతుల్లో 24 పరుగులు కావాల్సి రావడంతో మళ్లీ అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌కి వచ్చాడు. ఈసారి నికోలస్ పూరన్ వరుసగా నాలుగు సిక్సర్లు బాది మ్యాచ్‌ని ఫినిష్ చేశాడు. కాంబోజ్ 2.4 ఓవర్లలో 23.6 ఎకానమీతో చెత్త బౌలింగ్ వేసి సీఎస్కే ఓటమికి కారణమయ్యాడు.

# 2026 పాయింట్స్ టేబుల్.. దెబ్బకు దిగజారిన సీఎస్కే, గెలవకుండా పైకొచ్చిన రాజస్థాన్!



లక్నో సూపర్ జెయింట్స్‌పై ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో దిగజారింది. అప్పటి వరకు ఒక్కో మెట్టూ ఎక్కుకుంటూ ఐదో స్థానానికి వచ్చి సీఎస్కే.. లక్నోపై ఓటమితో ఆరో స్థానానికి పడిపోయింది. కేవలం నెట్ రన్‌రేట్ కోల్పోవడంతోనే సీఎస్కే ఆరో స్థానానికి దిగజారడం గమనార్హం. చాలా రోజుల నుంచి ఎలాంటి మ్యాచ్‌లు ఆడని రాజస్థాన్ సీఎస్కే నెట్ రన్‌రేట్ కోల్పోవడంతో ఏం చేయకుండానే ఐదో స్థానానికి వచ్చింది. లక్నో సూపర్ జెయింట్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ తర్వాత పాయింట్స్ టేబుల్‌లో కీలక మార్పులు వచ్చాయి. కేవలం పాయింట్ల పట్టికే కాదు ప్లే ఆఫ్స్ అవకాశాలూ మారిపోయాయి.

బాటమ్ ప్లేస్ నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటి మళ్లీ ఒక్కో స్థానం దిగుతూ పతనాన్ని చూస్తోంది. ఇదే సమయంలో రాజస్థాన్ రాయల్స్ కనీసం మ్యాచ్ కూడా ఆడకుండా పాయింట్ల పట్టికలో ఒక స్థానం ఎగబాకింది. ఇకానా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ ఘన విజయం సాధించింది. ఇకానాలో 180కి పైగా టార్గెట్ అంటే ఆచితూచి ఆడతారు. అలాంటిది లక్నో ఓపెనర్లు సీఎస్కే బౌలర్లను ఊచకోత కోశారు. సీఎస్కే బౌలర్లు విఫలమవ్వడంతో 188 పరుగుల లక్ష్యాన్ని లక్నో 16.4 ఓవర్లలోనే ఛేదించింది. దాంతో సీఎస్కే నెట్ రన్‌రేట్ దిగజారింది. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ రెండు జట్లూ 12 పాయింట్ల సరిసమానంగా ఉన్నా.. మొన్నటి వరకు సీఎస్కే అత్యధిక రన్‌రేట్‌తో ఉంది. దాంతో రాజస్థాన్‌ను దాటేసి ఐదో స్థానంలో చాలా రోజుల పాటు ఉంది. కానీ, లక్నో మ్యాచ్‌లో ఘోర ఓటమితో సీఎస్కే ఒక్కసారిగా నెట్ రన్‌రేట్ కోల్పోయింది. దాంతో రాజస్థాన్ రాయల్స్ ఐదో స్థానానికి రాగా, చెన్నై సూపర్ కింగ్స్ ఆరో స్థానానికి పడిపోయింది. రాజస్థాన్ ०0.082తో ఉండగా, సీఎస్కే ०0.027తో ఉంది. పాయింట్ల టేబుల్స్ టాప్ ప్లేస్‌లో ఆర్సీబీ కొనసాగుతుండగా, గుజరాత్ టైటాన్స్ రెండో స్థానంలో ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మూడు, గుజరాత్ టైటాన్స్ జట్లు నాలుగో స్థానంలో ఉంది. అన్ని జట్లు 12 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నా ఇప్పటి వరకు ఏదీ కూడా ప్లే ఆఫ్స్ బెర్త్ కన్ఫార్మ్ చేసుకోలేదు. ఇక రాజస్థాన్ ఐదు, సీఎస్కే ఆరో స్థానంలో కొనసాగుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ ఏడు, కోల్‌కతా నైట్ రైడర్స్ 8వ స్థానంలో ఉన్నాయి. ఈ 8 జట్లు అయ్యాయి.

## ప్లే ఆఫ్స్ ఆశలు గల్లంతే.. పంజాబ్-రాజస్థాన్ మధ్యే టాప్ 4 ఫైట్

డూ ఆర్ డై మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఓటమిపాలయింది. హోం గ్రౌండ్‌లో సీఎస్కేను లక్నో చిత్తుచిత్తుగా ఓడించింది. దాంతో అప్పటి వరకు ప్లే ఆఫ్స్ రేసులో దూసుకుపోతున్న సీఎ స్కే ఒక్కసారిగా దిగజారింది. 47 శాతం ఉన్న అవకాశాలు 28 శాతానాకి పడిపో యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో సీఎస్కే తన చివరి రెండు మ్యాచ్‌లలో విజయం సాధిస్తే తప్ప ప్లే ఆఫ్స్‌కు వెళ్లే ఛాన్స్ లేదు. సీఎస్కే తన చివరి రెండు మ్యాచ్‌లను సన్‌రైజర్స్, గుజరాత్‌తో ఆడనుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు చాలా తగ్గిపోయాయి. అప్పటి వరకు 47 శాతం వరకు ఉన్న అవకాశాలు.. ఆ ఓటమితో ఒక్కసారిగా 28 శాతానికి పడిపోయాయి. అంటే ఇకపై సీఎస్కేకు ఇక దినదిన గండమనే చెప్పొచ్చు. దాదాపు ప్లే ఆఫ్స్‌లో నాలుగో స్థానం రేసు పంజాబ్ కింగ్స్ - రాజస్థాన్ రాయల్స్ మధ్యే జరిగే అవకాశం ఉంది. ఇకానా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కి లక్నో సూపర్ జెయింట్స్ షాక్ ఇచ్చి ంది. చెపాక్‌లో లక్నోని ఓడిపోగా.. ఇకానాలో సీఎస్కే ఓడిపోయింది. మ్యాచ్‌తో పాటు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లనూ సీఎస్కే పోగొట్టుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ కార్తీక్ శర్మ 71 పరుగులతో రాణించడంతో 20 ఓవర్లలో 187/5 పరుగులు చేసింది. హోం గ్రౌండ్‌లో లక్నో బ్యాటర్లు




ఊచకోత కోశారు. మార్ష్ 90, పూరన్ 32 పరుగులు చేయడంతో 16.4 ఓవర్లలోనే 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ తర్వాత సీఎస్కే పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. 12 మ్యాచ్‌లు ఆడిన సీఎస్కే 12 పాయింట్లతో ఉంది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే చెన్నై సూపర్ కింగ్స్ తన మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ విజయం సాధించాలి. సీఎస్కే తన మిగతా రెండు మ్యాచ్‌లలో ఒకటి సన్‌రైజర్స్ హైదరాబాద్, మరొకటి గుజరాత్ టైటాన్స్‌తో తలపడ నుంది. ఇక ప్లే ఆఫ్స్‌కి వెళ్లే జట్ల అవకాశాలను ఒకసారి పరిశీలిస్తే.. గుజరాత్ టైటాన్స్‌కు 98 శాతం ఛాన్స్ ఉండగా, రాయల్ ఛాలెంజర్స్ బెం గళూ రుకు 96.1 శాతం ఉంది. సన్‌రైజర్స్ హైద రాబాద్‌కు 70.3 శాతం, పంజాబ్ కింగ్స్‌కు 48.8 శాతం, రాజస్థాన్ రాయల్స్‌కు 51.6 శాతంగా ఉండగా.. చెన్నై సూపర్ కింగ్స్ కి 28.4 శాతం మాత్రమే ఉంది. ఢిల్లీ క్యాపి టల్స్ 3.1 శాతం, కోల్‌కత్ ఉంది.

ఆదివారం,
మే 17, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY




# 'కరుప్పు' ఘన విజయంపై విజయ్ దేవరకొండ ప్రశంసలు.. ధన్యవాదాలు తెలిపిన త్రిష!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, నటి త్రిష కథానాయికగా, ప్రముఖ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. తమిళంలో 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ఈ చిత్రంపై, హీరో సూర్య నటనపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. సినిమా విజయంపై విజయ్ దేవరకొండ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "సూర్య అన్న నటించిన 'కరుప్పు' (తమిళం), 'వీరభద్రుడు' (తెలుగు) చిత్రాలకు ప్రేక్షకుల నుండి వస్తున్న అపారమైన ప్రేమాభిమానాలను చూడటం చాలా సంతోషంగా ఉంది. థియేటర్లలో ఈ సినిమా సాధిస్తున్న విజయం చాలా పెద్దదని వింటున్నాను. ప్రతి సంవత్సరం వెండితెరపై తన అద్భుతమైన నటనతో, సినిమా కోసం సర్వస్వం ధారపోసే సూర్య అన్నకు ఈ విజయం దక్కడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. థియేటర్లలో ప్రేక్షకుల కేరింతలు, సందడి చూస్తుంటే మా అందరి హృదయాలు సంతోషంతో నిండిపోతున్నాయి అని విజయ్ పేర్కొన్నారు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు సూర్య అన్నకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ సక్సెస్ తర్వాత మీరు హ్యాపీగా ఒక మంచి హాలిడే ట్రిప్‌కు వెళ్లండి. అలాగే దర్శకుడు ఆర్జే బాలాజీకి, నా ప్రియమైన త్రిషకు నా అభినందనలు" అంటూ విజయ్ దేవరకొండ చిత్ర బృందాన్ని కొనియాడారు. విజయ్‌కు థాంక్స్ చెప్పిన త్రిష!సూర్య సినిమా విజయాన్ని అభినందిస్తూ విజయ్ దేవరకొండ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర కథానాయిక త్రిష వెంటనే స్పందించారు.

# జస్ట్ వావ్.. 'పెద్ది' ట్రైలర్‌పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా, ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.
ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. "చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి" అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. "సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది" అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం యొక్క ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

# పోలీస్ యూనిఫామ్‌తో అసభ్యకర సందేశాలు.. నెటిజన్‌కు చుక్కలు చూపించిన కన్నడ నటి చైత్ర అచార్!




సోషల్ మీడియాలో తనకు ఎదురైన ఆన్‌లైన్ వేధింపులపై కన్నడ నటి, సింగర్, 'సప్త సాగరాలు దాటి' సినిమా ఫేమ్ చైత్ర జె. అచార్ తీవ్రంగా స్పందించారు. పోలీసు శాఖకు చెందిన వ్యక్తిగా భావిస్తున్న ఒక నెటిజన్ తనకు పంపిన అసభ్యకరమైన సందేశాలను ఆమె స్క్రీన్‌షాట్లతో సహా బయటపెట్టారు. ఈ విషయమై బెంగళూరు సిటీ పోలీసులను ట్యాగ్ చేస్తూ సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే చైత్ర అచార్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోషూట్ చిత్రాలను పంచుకున్నారు. అయితే, 'మహేష్ హోసమని' అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె ఫోటోలపై అత్యంత అసభ్యకరమైన కామెంట్లు వచ్చాయి. సదరు వ్యక్తి ప్రొఫైల్ పిక్చర్‌లో పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న ఫోటో ఉండటంతో నటి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆ సందేశాల స్క్రీన్‌షాట్లను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేస్తూ, గౌరవనీయులైన బెంగళూరు సిటీ పోలీస్, ఈ వ్యక్తి మీ శాఖకు చెందినవాడేనని భావిస్తున్నాను, ఆయన అడిగిన ఈ అసభ్యకరమైన ప్రశ్నకు దయచేసి సమాధానం ఇవ్వగలరా అంటూ చైత్ర ప్రశ్నించారు.తమ చాటింగ్‌ను నటి బహిర్గతం చేయడంతో సదరు వ్యక్తి ఒక్కసారిగా దిగొచ్చాడు. చైత్రకు క్షమాపణలు చెబుతూ మరో సందేశం పంపాడు. తాను పొరపాటున అలా చేశానని, తానేమీ చెడ్డవాడిని కాదని, పైగా ఆమెకు పెద్ద అభిమానిని అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేశాడు. ఆ పోస్ట్‌ను డిలీట్ చేయాలని, లేదంటే తన ఉద్యోగానికి ముప్పు వస్తుందని బ్రతిమాలాడు. అయితే, నటి చైత్ర ఆ క్షమాపణల సందేశాన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూ గట్టిగా నిలదీశారు. తప్పు చేసేటప్పుడు లేని భయం, ఇప్పుడు ఉద్యోగం పోతుందనగానే వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. సినిమా ఇండస్ట్రీలో ఉండే మహిళల పట్ల, నటీమణుల పట్ల కొందరు చూపే ద్వంద్వ నీతిని ఆమె ఎండగట్టారు. సాధారణంగా ఇలాంటి కామెంట్లను చాలామంది లైట్ తీసుకుంటారు, కానీ చైత్ర మాత్రం వెనక్కి తగ్గకుండా నేరుగా స్పందించి నెటిజన్ల ప్రశంసలు అందుకుంటున్నారు.కన్నడ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న చైత్ర అచార్, అందుకుంటున్నారు.

# కెనీషాతో బ్రేకప్.. మీడియా ముందు జయం రవి కన్నీటి పర్యంతం!



తమిళ స్టార్ హీరో జయం రవి (రవి మోహన్) మీడియా ముందు కన్నీళ్లుపెట్టుకున్నాడు. అతడి ప్రియురాలు పాప్ సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ రవితో ఉన్న రిలేషన్‌షిప్‌కి బ్రేకప్ చెబుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జయం రవి తన భార్య ఆర్తితో విడాకులు ప్రకటించిన రోజు నుంచి, ఈ విడాకులకు కెనీషానే కారణమంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్, ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే కెనీషాకు సోషల్ మీడియాలో తీవ్రమైన వేధింపులు, చంపేస్తామనే హత్యా బెదిరింపులు కూడా వచ్చాయి. ఈ వివాదాలపై తాజాగా కెనీషా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక సుదీర్ఘమైన ఎమోషనల్ పోస్ట్ పెడుతూ, తాను ఈ వ్యవహారం నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ వివాదాలు, ట్రోలింగ్స్ వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, అందుకే చెన్నై నగరాన్ని సైతం వదిలి వెళ్లిపోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో మీడియా ముందుకు వచ్చిన నటుడు జయం రవి తీవ్ర ఆవేదనకు లోనై, కన్నీటి పర్యంతమయ్యారు.జయం రవి మీడియా ముందు మాట్లాడుతూ.. ఒక ప్రముఖ నటి తన జీవితాన్ని నాశనం చేసిందని ఆరోపించిన ఆయన, గత 14 ఏళ్ల వైవాహిక జీవితంలో తాను ఒక బానిసలా బతికానని ఆవేదన చెందారు. తాను కష్టపడి సంపాదించిన కోట్లాది రూపాయల ఆస్తులన్నీ భార్య వైపు వాళ్లే ఉంచుకున్నారని, కనీసం తన పేరు మీద ఒక్క బ్యాంక్ అకౌంట్ కూడా లేకుండా చేశారని, ప్రస్తుతం తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని తెలిపారు. ఇల్లు వదిలి వచ్చేటప్పుడు తన చేతిలో ఏమీ లేదని, తన డబ్బును తన ఇష్టప్రకారం ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని చెప్పారు. సినిమాల్లో మహిళల హక్కుల గురించి మాట్లాడే తాను, మహిళలను ఎప్పుడూ తప్పుగా మాట్లాడనని, 45 ఏళ్ల వయసులో తాను అమ్మాయిల వెంట పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తనను అర్థం చేసుకుని తోడుగా నిలిచిన కెనీషాను కూడా టార్గెట్ చేసి పంపించేశారని మండిపడ్డారు. తన పిల్లల కోసమే తాను ఇన్నాళ్లూ బతికానని, కానీ ఇప్పుడు కనీసం తన పిల్లలను కూడా చూడనివ్వడం లేదని, వాళ్లను స్కూలుకు కూడా సెక్యూరిటీ గార్డుల కాపలాతో పంపుతున్నారని రవి మోహన్ తీవ్ర ఆక్రోశం వెళ్లగక్కారు.నా పిల్లల భవిష్యత్తు కోసమే ఇన్నాళ్లూ నోరు మూసుకుని ఉన్నానని.. నా వ్యక్తిగత జీవితాన్ని సరిదిద్దుకున్నాకే మళ్లీ సినిమాల్లోకి వస్తానని, అంతవరకు తాను నటించనని రవి స్పష్టం చేశారు.

# వ్యూస్ కోసం దిగజారొద్దు.. జర్నలిస్టులకు మాళవిక మోహనన్ స్ట్రాంగ్ కౌంటర్



ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు మీడియా ప్రతినిధులు అడిగిన కొన్ని ప్రశ్నలపై ప్రముఖ నటి మాళవిక మోహనన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నిన్న తాను ఒక కార్యక్రమానికి హాజరయ్యానని, తమిళనాడు మీడియా మరియు జర్నలిస్టుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉన్నప్పటికీ, అక్కడ జరిగిన సంఘటన తనను బాధించిందని ఆమె పేర్కొన్నారు. నిన్నటి ఈవెంట్‌లో ఒకరిద్దరు రిపోర్టర్లు పదే పదే చాలా అసభ్యకరమైన, అనవసరమైన ప్రశ్నలు అడిగారని, కేవలం వ్యూస్, పాపులారిటీ కోసమే వారు అలా ప్రవర్తించారని ఆమె మండిపడ్డారు.దళపతి విజయ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తనకు గత ఏడేళ్లుగా మంచి పరిచయం ఉందని మరియు ఆయనపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విజయ్‌ని తన మంచి స్నేహితుడిగా భావించడానికి తాను ఎప్పుడూ గర్వపడతానని, ఒక నటుడిగా మరియు వ్య క్తిగా ఆయన సాధించిన ఎదుగుదలను, అద్భుతమైన ప్రయాణాన్ని పక్కనుండి చూడటం ఒక గొప్ప అనుభూతి అని ఆమె వివరించారు. భవిష్యత్తులో జరిగే ప్రెస్ మీట్‌లలో లేదా మీడియా సమావేశాలలో మంచిదని ఆమె కోరారు.

# మహేష్ బాబు లగ్జరీ రెస్టారెంట్ బిల్లు వైరల్.. వాటర్ బాటిల్ రూ.౨౯౯, బిర్యానీ ధర చూసి షాక్ అవుతున్న నెటిజన్లు




వెండితెరపై స్టార్‌డమ్‌తో అభిమానులను ఆకట్టుకునే సినీ ప్రముఖులు ఇప్పుడు వ్యాపార రంగంలోనూ తమదైన ముద్ర వేస్తున్నారు. సినిమాలతో పాటు మల్టీప్లెక్సులు, రియల్ ఎస్టేట్, దుస్తుల బ్రాండ్లు, హోటల్ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ కొత్త వ్యాపారాలను విస్తరిస్తున్నారు. ముఖ్యంగా ఫుడ్ అండ్ రెస్టారెంట్ రంగంపై సినీ తారలు ఎక్కువ ఆసక్తి చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ జాబితాలో టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ముందువరుసలో ఉంటారు.ఇప్పటికే ఏషియన్ గ్రూప్‌తో కలిసి ఏఎంబీ సినిమాస్ మల్టీప్లెక్స్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న మహేష్ బాబు, తన సతీమణి నమ్రతా శిరోద్కర్‌తో కలిసి రెస్టారెంట్ రంగంలో కూడా అడుగుపెట్టారు. పేరుతో లగ్జరీ ఫుడ్ బ్రాండ్‌ను నడుపు తున్నారు. ప్రముఖ రెస్టారెంట్ బ్రాండ్ మినర్వా కాఫీ షాప్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఈ లగ్జరీ డైనింగ్ అనుభవాన్ని అందిస్తున్నారు.అయితే తాజాగా ఈ రెస్టారెంట్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ ఫుడ్ బ్లాగర్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్-12లోని ఏఎంబీ ప్యాలెస్ హైట్స్‌లో ఉన్న రెస్టారెంట్‌ను సందర్శించి తన అనుభవాన్ని సోషల్ మీడి యాలో పంచుకున్నారు. హోటల్ అంబి యన్స్‌ను చూసి ఆయన ప్రశంసలు కురిపించారు. ప్యాలెస్ తరహాలో నిర్మించిన ఇంటీరియర్, రాయల్ ఫీలింగ్, ఫుడ్ ప్రెజెంటేషన్ అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. అయితే ఫుడ్ రేట్లు మాత్రం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. బయట మార్కెట్‌లో రూ.20కి లభించే సాధారణ వాటర్ బాటిల్ ధర ఈ రెస్టారెంట్‌లో రూ.299గా ఉండగా, సాధారణంగా రూ.40 ఉండే డైట్ కోక్ క్యాన్ ధర రూ.180గా మెనూలో కనిపించింది. ఈ ధరలు చూసి చాలా మంది నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇక బ్లాగర్ ఆర్డర్ చేసిన ఫుడ్ విషయానికి వస్తే.. ఒక చికెన్ టిక్కా స్టార్టర్ (రూ.725), ఒక మటన్ బిర్యానీ (రూ.600), రెండు డైట్ కోక్స్ (రూ.360) ఆర్డర్ చేసినట్లు తెలిపారు. ట్యాక్స్‌లు, సర్వీస్ ఛార్జీలు కలిపి మొత్తం బిల్లు రూ.1,853కు చేరినట్లు వెల్లడించారు. అయితే భారీ ధరలు ఉన్నప్పటికీ ఫుడ్ క్వాలిటీ మాత్రం చాలా బాగుందని బ్లాగర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మటన్ బిర్యానీ హైదరాబాద్‌లోనే బెస్ట్‌లలో ఒకటిగా అనిపించిందని వ్యాఖ్యానించారు.

# జయం రవితో కెనీషా బ్రేకప్?.. సోషల్ మీడియాకు గుడ్‌బై చెబుతూ పాప్ సింగర్ ఎమోషనల్ పోస్ట్




తమిళ స్టార్ హీరో జయం రవి, పాప్ సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ మధ్య ఉన్న రిలేషన్‌షిప్ ముగింపు పడినట్లు తెలుస్తుంది. జయం రవి తన భార్య ఆర్తితో విడాకులు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నప్పటి నుంచి, ఈ విడాకులకు కెనీషానే కారణమంటూ సోషల్ మీడియాలో విపరీత మైన ట్రోలింగ్, ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. గతంలో జయం రవి భార్య ఆర్తి కూడా తన విడాకుల వ్యవహారంలో మూడో వ్యక్తి ప్రమేయం ఉందంటూ పరోక్షంగా కెనీ షాపై ఆరోపణలు చేయడంతో వివాదం మరి ంత ముదిరింది. ఈ నేపథ్యంలోనే కెనీషాకు సోషల్ మీడియాలో తీవ్రమైన వేధింపులు, చంపేస్తామనే హత్యా బెదిరింపులు కూడా వచ్చాయి.అయితే, ఈ వివాదాలపై తాజాగా కెనీషా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక సుదీర్ఘమైన ఎమోషనల్ పోస్ట్ పెడుతూ, తాను ఈ వ్యవహారం నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ వివాదాలు, ట్రోలింగ్స్ వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, అందుకే చెన్నై నగరాన్ని సైతం వదిలి వెళ్లిపోతున్నట్లు ఆమె తెలిపారు. సినిమా పరిశ్రమకు, జయం రవిని సమర్థించే వారికి స్పందిస్తూ.. అతడు (రవి మోహన్) ఇక పూర్తిగా మీవాడేనని, దీనిపై తాను ఎలాంటి వివరణలు ఇవ్వలేనని, ఇకపై ఎలాంటి యుద్ధాలు చేయలేనని పేర్కొన్నారు. ఒక మంచి వ్యక్తికి అండగా నిలబడాలని అనుకోవడం తన అమాయకత్వమని, కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులతో నిండిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఇప్పటివరకు తాను తీసుకున్న బాధ్యతలన్నింటి నుండి వైదొలుగుతున్నానని, తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్తూ.. తన ప్రకటించింది.

# రాజస్థాన్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న నాగచైతన్య 'వృషకర్మ'.. త్వరలోనే రిలీజ్ అనౌన్స్‌మెంట్!



యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్న తాజా మైథికల్ థ్రిల్లర్ చిత్రం 'వృ షకర్మ' 'విరూపాక్ష' లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన దర్శకుడు కార్తీక్ దండు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ని రాజస్థాన్‌లో పూర్తిచేసుకున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాలో నాగచైతన్య సరసన స్టార్ బ్యూటీ మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్‌కు చెందిన 'సుకుమార్ రైటింగ్స్' భాగస్వామిగా వ్యవహరిస్తోంది.
మరోవైపు ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. భారతీయ ప్రేక్షకులు ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా, ఒక అద్భుతమైన మైథికల్ థ్రిల్లర్ అనుభూతిని అందించేందుకు భారీ స్థాయిలో విఎఫ్ఎక్స్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి రాహుల్ డి హెరియన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు .

# అనుపమ పరమేశ్వరన్ 'మరీచిక' ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక' సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో' ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567